Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

(వెంబడి)

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 19-10 1944 No 161

తూర్పు ప్రష్యా పై సోవియటు దండయాత్ర

రష్యన్ బలాలు సరిహద్దు చేరినయి

లండన్, అక్టోబరు 17: విల్నా లిస్ తూర్పును, న్యూస్టాట్ సమీపములోను తూర్పుప్రష్యా ప్రథమ రక్షణశ్రేణిపై రష్యనలు దండయాత్ర సాగి చారని జర్మన్ వార్తాసంఘము ఒక సైనిక విశేషము తెలిసినవార్తను ప్రకటించెను.

విల్నాలిస్ స్టేషనుతూర్పు ప్రష్యాసరిహద్దుకు కొన్నివందల గజాలలోమాత్రమే ఉన్నది. ఆ పేరుగల గ్రామం అక్కడికి నూడుమైళ్లు తూర్పుగా నున్నది న్యూస్టాట్ సరిహద్దు మీదనే ఉన్నది న్యూస్టాట్‌కద్ద తూర్పు ప్రష్యా సరిహద్దులోగల జర్మన్ శ్రేణిని పశ్చాత్భాగంలో రష్యనలు భేదించగలిగారు కాని జర్మన్ బలాలు వాటిని తిరిగి మూసివేయగలిగిరి. శత్రుదళాలపై జర్మన్ తిరుగుదాడులు సాగుతున్నాయని కూడా యిటీవలి వార్తలు తెలుపుచున్నవి విల్కోవిస్కెన్ యిరువైపులా రష్యనులు పెద్ద పెట్టున 25 మైళ్లు పొడువుగల రంగంలో విజృంభించి ఒకస్థలములో రష్యనులు తూర్పు ప్రష్యా సరిహద్దునుకూడా చేరుకొనిరి. విల్కోవిస్కెన్ ఇన్‌స్టెర్‌బర్గ్‌కు 50 మైళ్ల లో ఉన్నది.

వార్సా ఉత్తరాన విజృంభణ

జర్మన్ వార్తా సంఘం యిలా ప్రకటించెను: వార్సా ఉత్తరాన రష్యనులు పెద్ద పెట్టున కొత్తగా విజృంభణ ప్రారంభించారు. ఇక్కడ యుద్ధాలు భీకరంగా సాగుచున్నవి. సోవియట్లు యీ పోరాటాలలో 7 తుపాకి డివిజనులు అనేకటాంకు బలాలు చావుకు సిద్ధమై తమ శ్రేణిని రక్షించుకొనుచున్న జర్మన్ ఎస్ ఎస్. దళాలతో పోరాడుటకు వినియోగించి యున్నారు.

"విశ్వాసం చలించకపోతే విజయం తథ్యం"

హంగేరియను కొత్త ప్రభుత్వములో యుద్ధమంత్రి జనరల్ కరోలీ బారకీ ఈ కింది విధంగా ప్రకటిస్తున్నాడని జర్మను న్యూస్ ఏజెన్సీవార్త: "ఇప్పటున రాజకీయ ఏమాత్రం అవకాశం లేదు. మనం ధీరచిత్తతో నిలచి పోరాడక పోయినట్లయితే, హంగేరియను జాతి సర్వనాశనమై పోతుంది. దాదాపు వెయ్యిసంవత్సరాలనుంచీ హంగరీ జర్మనీ పట్ల స్నేహభావాన్ని కలిగివున్నది. జర్మనులు చేసిన సహాయానికి మనం వారిపట్ల కృతజ్ఞతకలిగి వర్తించాలి విశ్వాసబలం చలించనట్లయితే, మనకు విజయం తథ్యం".

సర్వబల సమీకరణ

హంగేరియన్ ప్రభుత్వం ప్రజలకు ఈ క్రింది నోటీసు ప్రచురించేసింది: దేశంలో సర్వబల సమీకరణను సాగించడం ఈ కొత్త ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం. హంగరీ తన బలం పదతో జర్మనీ అండన పోరాడాలి. అంచేత మనసైతిక, భౌతిక సాధన సంపదనంతటిని సమీకరించాం.

సోలోనికానుంచి జర్మనుల ఖాళీ?

లెయిడో, అక్టోబరు 17: పెద్ద పెట్టున విజృంభించి ఉత్తరదిశకు తోసుకుపోవాలనే ఉద్దేశంతో జర్మన్ సేనలు సాలోనికానుంచి ఖాళీ చేసి వారని యిక్కడికి వచ్చిన నమ్మదగిన వార్తలు తెలియజేస్తున్నవి. ఇక్కడ వున్న ప్రతి సైనికుణ్ణీ హంగేరియన్ యుద్ధరంగానికి మార్చి రష్యన్ పురోగమనాన్ని అరికట్టగలనింద ని బహుశా హిట్లర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చివుండవచ్చు.

హంగరీలో సర్వబల సమీకరణ

కొత్తప్రభుత్వ హెచ్చరిక

బుడాపెస్టు, అక్టోబరు 17: హంగరీలో ఏర్పడిన కొత్తప్రభుత్వం ఈరోజు (మంగళవారం) పదవీ ప్రవేశమవుతున్నది.

నగరంలోని సైనికభటులందరూ తమ తమ మిలిటరీ నివాసాలకు గాని, స్వగృహాలకు గాని వెళ్లవలసిందని నగరసేనాని ప్రకటించినట్లు బుడాపెస్టు రేడియో బ్రాడ్‌కాను చేసింది.

సేనల మనోనిబ్బరం

లండన్, అక్టోబరు 17: విప్లవకర రాజకీయ సంఘటనలు జరిగినప్పటికీ హంగేరియన్ సేనలలో అధికభాగానికి మనోనిబ్బరం ఏమాత్రం తెదిరిపోలేదని జర్మన్ న్యూస్ ఏజెన్సీ మిలిటరీ విశేషజ్ఞుడు కర్నల్ ఎర్నెస్టుఫాన్ హోమర్ వ్యాఖ్యానిస్తున్నాడు. ఇంకా ఇలాకూడా వ్రాస్తున్నాడు:

"జర్మన్ సేనల అండ హంగేరియన్ సైనికులు విధిరంగాలలో పోరాడుతున్నారు"

తైరాజ్య సంప్రదింపులలో

మాటసామెతకన్నా ఇండియాప్రస్తావనలేదు

స్వయంకృషే ఇక భారతీయులకు తరణోపాయం

లండను, అక్టోబరు 17: పశ్చిమఖండంలో యుద్ధానంతరపు సమస్యలు కనిపించేసరికి మూడు మహారాజ్యాలవారి ముఖ్యస్థులూ కలసి, యుద్ధపు ఆసియా ఖండాల యుద్ధానంతర భద్రతను సరించి తమతమ ప్రణాళికలమీద తర్జనభర్జనలు చేస్తూ తీవ్రసర్చలో మునిగిపోయి వున్నారు.

అయితే, ఆసియాఖండానికి ఉపఖండంగా ఉన్న ఇండియా ప్రస్తావన వారిచర్చల్లో మాట సామెతకన్నా లేకపోవడం చాలా విచిత్రంగా వున్నది. వైనామాట వచ్చిందికాని అది ప్రజాభిప్రాయాన్ని సుముఖం చేసుకోవలెనే ఉబలాటంతో కేవలం కన్నీటితుడుపులవలె లాంఛనంగా వచ్చిన మాటేకాని హృదయపూర్తిగా వచ్చిన మాటకాదు. భారతదేశం తదితర ప్రపంచరాజ్యాలతో సరిసమానమైన హోదావహించి సమానసీటు ఆక్రమించనిదే అసియాలోగాని, ప్రపంచంలోగాని, శాంతి అనేది అసలు ఏర్పడగలదా అని మూలదృష్టిగల విషయజ్ఞులు ప్రశ్నిస్తున్నారు.

తమ మాతృభూమికి ఇరవై రాజ్యాలతోపాటు స్వేచ్ఛాయుత స్వతంత్రరాజ్య హోదా ఇప్పించి, వాటితో సరిసమాన స్థానం కల్పించడానికి భారతీయులను ఇక మిగిలిఉన్నట్లు ఒక్క స్వయంకృషే నీ, ఎక్కడ, ఏమూలలో, ఎంతమూరనఉన్న వారయినాసరే అందరూ కలసి కట్టయి సమష్టి ప్రయత్నంచేస్తే తాము తప్పక చరితార్థులు కాగలమనీ అష్టదిక్కుల్లో అనంతంగా వ్యాపించియున్న భారతీయులందరూ బాగా గ్రహించారు

అమెరికాలో అమిత సుముఖమైన ధోరణి కనుపిస్తున్నది చెల్లాచెదరుగా వున్న వివిధ భారతరాజకీయ వర్గాలన్నీ ఒకే సంస్థగా కలిసిపోయి సమష్టి ప్రచారానికి పూనుకొన్నారు. మొట్టమొదటి ప్రకటనలోనే ఆ సంస్థవారు పండిత నెహ్రూ, మౌలానా అబుల్‌కలాం ఆజాదునూ, తదితర రాజకీయ ఖైదీలనందరినీ వెంటనే విడుదల చేయవలెనని హెచ్చరించారు

శాంతిసమావేశంలో ప్రాతినిధ్యం

లండన్, అక్టోబరు 17: యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనిన చేరాలలో శాంతి సమావేశంలో ప్రాతినిధ్యం ఉండునని దేవప్రధాని అట్లీ గారు యీ దినం కామన్సుసభలో ప్రకటించిరి.

భారతప్రతినిధి ఉపన్యసింపవీలులేదు

ట్రేడ్‌యూనియను కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

సమ్మెలవిషయమై ప్రభుత్వరెగ్యులేషను ఆమోదము

బ్లాక్‌పూలు, అక్టోబరు 17: భారత ట్రేడ్ యూనియను కాంగ్రెస్ ప్రతినిధిని ట్రేడ్ యూనియను కాంగ్రెసుశ్రీ సమావేశములో సభ్యసింపనివ్వరని ఒక ప్రతినిధి వేసిన ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ట్రేడ్ యూనియను కాంగ్రెస్ అధ్యక్షుడు నేడు చెప్పెను.

సమ్మెల విషయమున జనరల్ కౌన్సిలు చర్య

ఇదివరలో ట్రేడ్ యూనియను కాంగ్రెసు జనరల్ కౌన్సిలువారు ఒకటవ రెగ్యులేషను ఏ (ఏ) ను ప్రవేశపెట్టుట కంగీకరించియుండిరి. కౌన్సిలువారు పైకొన్న ఈ చర్యను నేడు ప్రతికూలముగా వోటుచేసినవారు గొప్పమైనారటీయై యున్నారు.

సమ్మెచేయు నిర్ణయమును సమ్మెదార్ల యూనియను అంగీకరించినతప్ప, సమ్మె చేయు నుద్దేశ్యమును 21 రోజులు పూర్వము కార్మికశాఖ మంత్రివర్గమువారికి తెలిపిన తప్ప సమ్మెలు న్యాయసమ్మతమైనవి కావని యుద్ధసమయ రెగ్యులేషను తెలుపుచున్నవి. 1 ఏ (ఏ) రెగ్యులేషను సదరు రెగ్యులేషనుల వ్యాప్తిని విస్తరింపజేయుచున్నది. ఎట్టి పరిస్థితులలోను క్రమముగా నేర్పరుపబడిన ట్రేడ్ యూనియను శాఖ సభలో తప్ప అన్యత్ర సమ్మె చేయవలెనని కోరుట న్యాయవిరుద్ధమని ఈ 1 (ఏ) (ఏ) రెగ్యులేషను శాసించుచున్నది.

అనధికార సమ్మెల మూలకముగా ప్రధాన యుద్ధ పరిక్రమ స్తంభించిపోవునని రెండవరంగ ప్రారంభావసరమున కార్మిక శాఖ మంత్రి ఎర్నెస్టుబీవిన్ గారు జనరల్ కౌన్సిలువారికి చెప్పియుండిరని సర్ వాల్టర్ సిట్రైను గారు నుడివిరి. ప్రధాన పరిశ్రమలతో సంబంధము లేనివారును, ట్రేడ్ యూనియనులతో సంబంధము లేనివారును సమ్మెలను ప్రోత్సహించుచుండిరను కారణాలచే కార్మిక శాఖ మంత్రి 1 (ఏ) (ఏ) రెగ్యులేషనును సమర్థించిరి. టి. యు. సి. జనరల్ కౌన్సిలువారు ఈ అభిప్రాయమును అంగీకరించిరని స్పష్టమగుచున్నది. కాని నేడు కాంగ్రెసులో గొప్ప మైనారటీ జనరల్ కౌన్సిలు చర్యకు ప్రతికూలముగా వోటు చేసిరి. సదరు కౌన్సిలువర్గ తప్పని తలచుటల్లనో, లేదా, సమ్మెలు చేయవలెనని ఆందోళన చేయువారిని పట్టివేయుటకు ప్రభుత్వమువారి కిదివరకే తగినన్ని అధికారము లున్నవని తలచుటచేతనో వారిట్లు చేసియుందురు.

కాంగ్రెసు సంఘాలు స్థాపించాలి: బంగకాంగ్రెసు వారుల నిశ్చయం

కలకత్తా, అక్టోబరు 17: బంగరాష్ట్ర కాంగ్రెసు వర్కర్లు ఉత్తర కలకత్తాలో నిన్న సమావేశమై సాధ్యమైనంత త్వరలో కాంగ్రెసు సంఘములస్థాపించి కట్టుదిట్టము చేయవలెనని తీర్మానించిరి. రాష్ట్రమంతటా ఈ పనికి తోడ్పడుటకు ఒక కార్యనిర్వాహక సంఘాన్ని స్థాపించగోరారు.

భారతదేశంలో మళ్లీ క్షామం వస్తున్నది

లండన్‌లోని భారతమిత్రుల ఆందోళన

లండను, అక్టోబరు 17: భారతదేశంలో ఆహారపరిస్థితి బాగా చక్కబడిందని ప్రభుత్వాధికారవర్గాలు ఎంత బల్లలుగుద్ది నొక్కుతూవున్నా కూడా బ్రిటనులోని భారతమిత్రులకు ఈవిషయమై గట్టినమ్మకం ఏర్పడనే ఏర్పడకున్నది. అక్కడ మళ్లీ ఆహారపరిస్థితికి అతి క్లిష్టత రాబోతున్నదని వారు మిక్కిలి ఆందోళన పడుచున్నారు. ముందుగానే జాగ్రత్తపడి ఆ ప్రమాదం తప్పించడానికై విజ్ఞప్తులపై విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ యేడు చలికాలంలో తిరిగి భారతదేశంలో ప్రచండమైన దుర్భిక్షం రానున్నదని వారు ఒక విజ్ఞప్తిలో హెచ్చరించారు.

సర్వ సమ్మతమైన పరిష్కార ప్రణాళిక

ముస్లీల నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 17: దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చి వివిధ ముస్లిం సంస్థల ప్రాతినిధ్యంవహించిన సమారు 20 మంది ప్రముఖ ముస్లిం రాజకీయవేత్తలు నిన్నటిరోజున ఇక్కడ సమావేశమై, ముస్లిం రాజకీయరంగంలోని అన్నివర్గాల వారికీ ఆమోదకర మయ్యేటట్టి ఒక సర్వసాధారణ పరిష్కార ప్రణాళికను తయారుచేయు దరన సూచనోపాయాలను గురించి సమాలోచన చేశారు.

ఈ సమావేశానికి ముఖ్యకర్తయైన ఖ్వాజా గారు (అఖిలభారత ముస్లిం మజ్లీస్ అధ్యక్షుడు) ప్రసంగిస్తూ, నేటిచర్చలు కేవలం నామమాత్రమైనవే అనీ, ఇది కేవలం ఇష్టాగోష్ఠి మాత్రమే అనీ విశదపరచారు. ఆరుగంటలసేపు జరిగిన ఈ సభ్యులందరూ ఒకరి ఉద్దేశ్యాలు ఒకరు బాగా తెలుసుకొన్నారు. ఈ చర్చల మూలంగా సూచితమైన ప్రణాళికల యొక్క స్థూలస్వరూపాన్ని అ. భా. ముస్లిం మజ్లీస్ కార్యదర్శియైన డాక్టరు యస్. యస్. అన్సారీ గారు వివిధముస్లిం రాజకీయ సంస్థలకన్నింటికీ పంపించి, వాటిపైన ఆయాసంస్థల అభిప్రాయాలేమిటో దృఢంగా తెలుసుకోవలెనని నిర్ణయింపబడింది. ఆ అభిప్రాయాన్ని వచ్చిన తర్వాత వాటిఆధారంతో అన్నివర్గాలకూ సంతృప్తికలిగించే ఒక సమగ్రపూర్ణ ప్రణాళికను నిర్ణయించడానికి సాధ్యమైనంత త్వరలోనే అఖిల ముస్లిం రాజకీయ సంస్థల మహాసభ ఒకటి జరిపింపవలెనని అందరూ తీర్మానించుకొన్నారు.

పేరొక్కపన్నిధి కుదీవి మిత్రవశమగుట

సదరు-పలాపుల మధ్యగనున్న ఒక ద్వీపకంకణమునందు ఆ మెరికా సైనికులు నిర్విరోధంగా దిగిరి.

భారతదేశంలో మళ్లీ క్షామం వస్తున్నది

లండన్‌లోని భారతమిత్రుల ఆందోళన

లండను, అక్టోబరు 17: భారతదేశంలో ఆహారపరిస్థితి బాగా చక్కబడిందని ప్రభుత్వాధికారవర్గాలు ఎంత బల్లలుగుద్ది నొక్కుతూవున్నా కూడా బ్రిటనులోని భారతమిత్రులకు ఈవిషయమై గట్టినమ్మకం ఏర్పడనే ఏర్పడకున్నది. అక్కడ మళ్లీ ఆహారపరిస్థితికి అతి క్లిష్టత రాబోతున్నదని వారు మిక్కిలి ఆందోళన పడుచున్నారు. ముందుగానే జాగ్రత్తపడి ఆ ప్రమాదం తప్పించడానికై విజ్ఞప్తులపై విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ యేడు చలికాలంలో తిరిగి భారతదేశంలో ప్రచండమైన దుర్భిక్షం రానున్నదని వారు ఒక విజ్ఞప్తిలో హెచ్చరించారు.

జపాను నౌకాదళం

అమెరికాదళాన్ని ఎదిరింపజాల కుండుట

పెరల్‌హార్బరు, అక్టోబరు 17: జపాను నౌకాదళాలు ఫిలిప్పీన్ప్రాంతానికి వస్తూ ఉన్నట్లు కన్పించి అమెరికా నౌకాబలం ఎక్కువగా నున్న సంగతి తెలిసికొని మళ్లీ వాటి స్థావరాలకు పారిపోయినవి అడ్మిరల్ నిమిట్జు ప్రకటన చెబుతున్నది.

జపాను నౌకాదళం వాటి స్థావరాలకు కదిలి బయటపడిందని టోకియో రేడియో వార్తను అమెరికా నౌకాధికారులు వినగానే ఆ నౌకలతో పోరాడి విజయం సాధించుకొనే అవకాశం అమెరికా నౌకాబలాలకు కలిగిందని యీ అధికారులు సంతోషపడిరి. కాని జపాను నౌకలు తోకముడుచుకొని వెళ్లిపోగానే వాటికి పోరాడే ఉద్దేశ్యం లేనట్లు కనిపిస్తుందేమో, కలిగదు.

జపానుమంత్రులనుండి సంజాయిషీ కోరబడెను

జపాను సముద్రప్రాంతాలలో నాలుగు రోజులుగా మిత్రనౌకబల విమానాలు దెబ్బ తీస్తూ ఉన్నప్పటికి జపాను నౌకాబలాలు వాటిని ప్రతిఘటించుటకు ప్రయత్నించుటకు చేయలేదని నిన్న టోకియోలో యుద్ధమంత్రి నౌకాశాఖమంత్రి సంజాయిషీ కోరబడెను.

ఫార్మోసాపై మూడోమారు దాడి

వాషింగ్టన్, అక్టోబరు 17: అమెరికా గగనతలోట విమానాలు గత నాలుగు రోజులలో మూడోమారు ఈదినం ఫార్మోసా దీవిపై దాడిసలిపి డైనాన్‌కు అగ్నేయమున 10 మైళ్లలో గల ఎయినాన్ అను ముఖ్య విమానాశ్రయం నష్టపరచి కేంద్రమును బాంబుచేసెను. ఆ మెరికా విమానాలు పైనా స్థావరములండి యీ దాడులు సాగించెను.

లూజాన్‌కుపై దాడి

నౌకా హామీవిమానాలు ఫిలిప్పైన్సులోని లూజాన్‌మీద యింకా దెబ్బ తీస్తున్నవని అడ్మిరల్ నిమిట్జు ప్రకటన చెబుతున్నది. అమెరికా విమానాలు ఫిలిప్పైన్సులోని ఉత్తరమిండనోపద్వీపపు జపాను కౌన్సాయిని బాంబు వేసి నాశమొనర్చెనని సైగతి పసిఫిక్ యుద్ధకార్యాలయ ప్రకటన పల్లడించెను.

స్వాటోమీద దాడి

న్యూయార్కు, అక్టోబరు 17: దక్షిణ చైనా తీరాన గల స్వాటోమీద అమెరికా గగనతలోట విమానాలు నాలుగు అలలుగా సోమవారంనాడు దాడిసలిపెనని టోకియో రేడియో ప్రకటించెను. విశేషముగా విమానదాడులను కురియుచున్న ఫార్మోసాకు యీ స్వాటో పట్టణం 200 మైళ్ళ దూరములో నున్నది. మిత్ర నౌకాబలాలకు భయపడి హాంగ్‌కాంగు రేవులో దాచిన 48 వేల టన్నుల జపాను నావలపై మిత్రవిమానాలు దాడిగావించి నష్టపరచెను. (రాయిటరు)

మిత్రరాజ్యాల నిర్లక్ష్యభావం

ఫ్రాన్సు ప్రముఖుల ఆందోళన

పారిస్, అక్టోబరు 17: జర్మనీ భవిష్యత్తు విషయమై అమెరికా, బ్రిటన్, రష్యాలమధ్య రుజువున్న చర్చలలో తమ్ము పాల్గొనివ్వని కారణమున జర్మనీకి ప్రతికూలముగా ఫ్రాన్సు విదేశాంగ విధానము పాటించు నవకాశము కలదాయని చాలమంది ఫ్రెంచివారు మరల ప్రశ్నింప నారంభించుచున్నారు

సంధిబడంబడికలూకాకముగా జర్మనీకి సంప్రాప్తమగు గతిపై ఫ్రాన్సు విదేశాంగ విధానము ఆధారపడక తప్పదని ఫ్రెంచి ప్రభుత్వమువారును సాధారణప్రజలును తలచుచున్నారు. జర్మనీని బలహీన మొనర్చి మరల బలీయమగు రాజ్యమగుటకు ఫ్రాన్సుకు అన్ని అవకాశములు కలిగించిన యెడల ఫ్రాన్సు తనయోగక్షేమములకను గుణముగ విధమున బ్రిటను, అమెరికా, రష్యాలతో నత్యంత సన్నిహితముగా, ఇదివరకు కంటెగూడ యెక్కువ సన్నిహితముగా కలిసి పని చేయునని వారనుచున్నారు. కాని జర్మనీని బలహీన మొనర్చి, ఫ్రాన్సును బలీయమగు రాజ్యముగా నొనర్చుటయే మిత్రమండలివారి విధానముగా నుండునని ఫ్రెంచి ప్రజలకు నిశ్చయము కలుగలేదు. ఇప్పుడు ఫ్రాన్సులో జరగుచున్న వివాదము నడలి ప్రధానాంశ మిదియే. గత శనివారమునాడు జనరల్ డీగాలు బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించుచు యితర నొప్పగాజ్యములవారు ఫ్రాన్సును 'ఒక విధమైన నిర్లక్ష్యభావముతో" చూచుచుండిరని చెప్పినవాక్యము గమనింపదగియున్నది. ఇట్టి వైఖరి ప్రస్తుత కొయలిషను దొర్కి భవిష్య ఐక్యమునకు అనుకూలముగా పరిణమించునా యను విషయమును చరిత్రయే నిరూపింపగలదు' అని ఆయన చెప్పెను.

దక్షిణాఫ్రికాలో స్టిరాస్తి అమరకం

కొత్త ఆర్డినెన్స్: చిత్తుప్రతి ప్రకటన

మేట్జ్‌బర్గు, అక్టోబరు 17: నెటాల్ రాష్ట్ర శాసనసభ వంగళవారంరాత్రి సమావేశమైంది కార్యనిర్వాహకసభ్యుడు డి ఇ మిచెల్ సెలెక్టుకమిటీవారు తయారుచేసిన "ఆక్యుపేషన్ (రెస్ట్రిక్షన్స్ ఆర్డినెన్స్"ను (నివారణ ప్రతినీ, పాక్షికతనీకూడా జతచేసి) పరిశీలనకు పెట్టాడు భారతీయులు విస్తారంగా నివసించే ప్రాంతాలలో గృహసౌకర్యసమస్యను శీఘ్రముగా పరిష్కరించినట్లయితే దక్షిణాఫ్రికాలో భారతీయుల సమస్య ఇంత తీవ్రస్వరూపానికి వచ్చేదికాదని మిచెల్ సభ్యులకు తెలియజేశాడు.

సెలెక్టుకమిటీ తయారుచేసిన కొత్త "ఆక్యుపేషన్ ఆర్డినెన్స్"లో వున్న ముఖ్య విషయాలు ఇవి.

నెటాల్‌లో స్థిరాస్తి ఆర్జనకు సంబంధించిన సమస్యలకు వివిధవర్గాల ఏకాభిప్రాయస్థాపనవల్ల కంట్రోల్ చేసి పరిష్కరించుకొనడానికి వీలున్నది. మొదట తయారైన ఆర్డినెన్సులో స్థిరాస్తి ఆక్రమణకు సంబంధించిన నియమాలు ఒక డర్బాన్ మండలానికి మాత్రమే వర్తించెవి కొత్త నియమాలు నెటాల్ రాష్ట్రానికంతటికీ వర్తిస్తవి. కాని ప్రభుత్వం ఏవైనా ప్రత్యేక పట్టణాలకు ఈనియమాలు వర్తించవని ప్రకటించడానికి ఆర్డినెన్స్ సమ్మతిస్తుంది. నెటాల్‌లోని ప్రతి మండలంలో పట్టణాలలో "లెజిడెన్షియల్ లైసెన్సింగ్ బోర్డు"ను స్థాపిస్తారు.

ఈ కొత్త ఆర్డినెన్సు లక్ష్యాలు సూక్ష్మముగా ఇవి: మండలాలలో పట్టణాలలో స్థలాల, భవనాల ఆక్రమణ విషయమై నియమాన్ని స్పష్టీకరించడం. పట్టణాలలో, మండలాలలో ఇళ్ళకొనుగోలు ద్వారా స్వాధీనపరుచుకోడానికి "నెటాల్ హౌసింగ్ బోర్డు"కు అధికారం ఇవ్వడం.

ఏవైనా ఒప్పందంద్వారా యూరపియను జాతులవారికీ, భారతీయులకు మధ్య స్థిరాస్తి మారకంజరిగినట్లయితే, అట్టి ఒప్పందాన్ని బహిరంగంగా ప్రకటించవలసి వుంటుంది

స్థిరాస్తి మారకం విషయంలో జరగవలసిన తంతు ఇది: ప్రభుత్వానికి పన్నుకట్టే వివిధ జాతీయ వర్గాలమధ్య ఏయే ప్రాంతాలలో స్థిరాస్తుల మారకం జరుపుకోవచ్చుననే అంశంపట్ల ఒక ఒడంబడికకుదరాలి. తర్వాత ఆ ఒడంబడిక వివరాలను ప్రభుత్వాధికారికి తెలియజేయాలి. ఏ జాతికి చెందినవారు ఎంతమందిని పన్నుకడుతున్నారో కూడా స్పష్టపరచాలి. ఈ ఒడంబడిక లేదా ఒప్పందం ఎంతవరకు సబబుగా వున్నదో విచారించడానికి ప్రభుత్వాధికారి ఒక కమిషన్ను నియమిస్తాడు. ఈఒడంబడికకు రాష్ట్రశాసనసభ ఆమోదించిన తర్వాతగాని దాన్ని ఆచరణలో పెట్టడానికి వీల్లేదు.

యూరోపియన్ జాతికి చెందిన వ్యక్తి అయినా తన భవనాన్ని యూరపియనేతరుడికి అమ్మజూపేముందు, ఆ ప్రాంత లైసెన్సింగ్ బోర్డుకు దరఖాస్తుపుచ్చుకోవాలి. అప్పుడు ఆ బోర్డు ఆ భవనాన్ని ఇతరులు ఆక్రమించుకోవచ్చునో లేనో నిర్ణయిస్తుంది. యూరపియనేతరుడు ఆ భవనాన్ని ఆక్రమించుకోడానికి వీల్లేని పక్షంలో నెటాల్ హౌసింగ్ బోర్డు తక్షణమే దాన్ని కొనివేయడానికి అధికారంవున్నది

ఏమరోజులలోగా నెటాలుబోర్డు దాన్ని కొనక, ఏ వర్గమూ కొనకపోయినట్లయితే, భారతీయుడైనా దాన్ని కొనుక్కోవచ్చు.

పరిశ్రమల అభివృద్ధి

ప్రభుత్వ విధానం గూర్చి సర్ దళాల్ వివరణ

లాహోరు, అక్టోబరు 16: "యుద్ధానంతరం భారతదేశ పరిశ్రమలను అభివృద్ధి చేసే విషయమై ఇండియా ప్రభుత్వపు నిష్కపటమైన అభిప్రాయము గూర్చి నాకు విశ్వాసంలేకుంటే ఒక్కరోజైనా నేను ఉద్యోగంలో ఉండేవాణ్ణికాను" అని సర్ అర్దేషిర్ దళాల్ గారు ఇండియా ప్రభుత్వపు డెవెలప్ మెంటు మెంబరు భారతవాణిజ్య సంఘువారొక్కగ నవిందులో జరిగిన చర్చ సందర్భమున పలికిరి. సర్ దళాల్ గారు యింకా ఇట్లు నుడివిరి.

యుద్ధకాలంలో ప్రారంభింపబడ్డ పరిశ్రమలకు రక్షణ నొసగబడునని యీ, అట్టి రక్షణ దేశం మేలుకొరకు ఇవ్వబడునే కాని వ్యక్తిస్వప్రయోజనము కొరకు కాదని తెలిపిరి. గనుక వర్తకులమధ్య పోటీయుండే విషయంలో ఏ విధమైన రక్షణగానియిచ్చు లాభన వాగ్దానం చేయలేము. యుద్ధానంతరం పరిశ్రమల అభివృద్ధికి ఇండియా ప్రభుత్వం ఉద్దేశించి యున్న ప్రణాళిక భారతదేశమున అస్ట్రాలన్నిటిలో అమలుజరిగి దేశసందపపెంపొందించును. చిన్న పరికరాల తయారుచేయు పరిశ్రమ చాలా ముఖ్యమని ఇండియాప్రభుత్వం అభిప్రాయపడుతూ ఆ పరిశ్రమకు తగు ప్రోత్సాహం యివ్వదలచియున్నది. పారిశ్రామికులు పూర్తిగా భారతీయుల పెట్టుబడులతోగాని, లేక భారతీయుల ధనము బ్రిటిష్‌వారి ధనము కలిసిన పెట్టుబడులతోగాని పరిశ్రమలను పారిశ్రామికులు ప్రారంభించే విషయములో ప్రభుత్వానికి ఎట్టి ఆక్షేపణ యుండదు. మందు గుండు తయారు చేసే ఫాక్టరీ తప్ప ప్రభుత్వం వారు మరే ఫాక్టరీలు గాని యిపుడు నిర్వహింపలేరు. యుద్ధానంతర పరిశ్రమల పునర్నిర్మాణ ప్రణాళికను సిద్ధపరచే విషయమున వారి శ్రామికులు సహాయపడాలని కోరుతున్నాను.

పత్రికా విలేఖరులు సభవదిలి వెళ్లిపోవుట

సర్. అర్దేషిర్ దలాలుగారు నేడు పత్రికా ప్రతినిధులసభలో మాట్లాడినపుడు ఆవిలేఖరులు అడిగిన ప్రశ్నలకు సర్ దళాల్ గారు సమాధానం యిచ్చినతీరుతో పత్రికా ప్రతినిధులకు అవమానకరంగా నుండెననే కారణంచేత విలేఖరులసభను వదిలి వెళ్లిపోయారు. (ఆ. పె.)



మీరు కొండలకు వెళ్లలేకపోతే...

దానికి బదులు

వింకోలా

మీకు మంచి ఆరోగ్యదాయకంగా వుంటుంది, అది విటమినులు కలిసిన ఆదర్శప్రాయమగు టానిక్కు.

SPW

STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA

మద్రాసుకు డిపో మేనేజరు: వి. పి. శివంగారు,
114, నైనియప్పనాయక్ వీధి: పి. టి., మదరాసు.



నోటీసులు

తిరుపతి మున్సిపల్ ఆఫీసు

రోడుపనులు తదితర పనులకు సామానులు సప్లయి చేయుట, ఫిట్నెసరు సప్లయి చేయుట మొదలైనవాటికి (ముత్తిసు రు 15,100/ లు ఖరీదు కలవి) 30-10-1944 సా॥ 4 గం॥లవరకు టెండర్లు కోరబడుచున్నవి. ప్రతి పెట్టు పనియొక్క వివరములు, కంట్రాక్టు షరతులు, స్పెసిఫికేషనులు, యితర వివరములు,- మునిసిపల్ ఆఫీసులో చూచుకొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు నాలుగణాలు.

కమీషనరు,

మున్సిపల్ ఆఫీసు, తిరుపతి 10-10 44.

చిత్తూరు డిస్ట్రిక్టు కోర్టులో

O. S. No. 153 of 1944

వాది:-ఏ. నరసింగరావు,

ప్రతివాదులు:-కైలం శంకరయ్యశెట్టి వగైరా 1-వ ప్రతివాదికి నోటీసు

అడుమూరు పత్రం బాబత్తు రూపాయలు అసలు వడ్డీతో సహా 393-12-9 ను, నీవద్దనుంచి రాబట్టుటకై పై నెంబరులోని వాది నీపైన దావా తెచ్చినందున సా॥ దావా 4-11-44 తేదీకి విచారణకు వాయిదా వేయబడియున్నది.

ఆదినం పగలు 11 ఘంటలకు పై కోర్టులో హాజరై ఆక్షేపణ యున్నయెడల చెప్పుకునేది, లేనియెడల ఎక్సుపార్టీగా తీర్పు కావలసునని తెలియచేయడమైనది.

చిత్తూరు, 11-10-44. } ఐ. శేషగిరిరావు. వాది వకీలు.

1930 సం॥ యిండియన్ కంపెనీస్ ఆక్టు 7 విషయములోను

గొల్లలమామిడాడలోని జానకిరామ టాకీ లిమిటెడ్.

(వాలంటరీ లిక్విడేషనులో వున్నది)

విషయములోను

యిండియన్ కంపెనీస్ ఆక్టు 208 యి సెక్షన్ క్రింద లిక్విడేటరుగా నేను యివ్వబడిన నోటీసు ఏవిధంగా కంపెనీ వైండింగ్ అప్ చేయబడినదిన్నీ, కంపెనీ ఆస్తి యేవిధంగా పంపకరింపబడినదిన్నీ, కాంట్రిబ్యూటరీలయొక్కయు, క్రెడిటర్లయొక్కయు, క్లెయిములు యేవిధంగా తృప్తిపరుపబడినవియు యింకా యేవయినా లిక్విడేటరుకల్ భోగట్టా తెలిసికొనవలసినదియు, మొదలైన యావద్విషయములు తెలియ పరచుటకుగాను 1944 డిశంబరు 2-వ తేదీ నాడు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు, జనరల్ మీటింగు జరుగును.

ఎన్. వెంకటనారాయణ, లిక్విడేటరు, కాకినాడ, 18-10-44.

ఇందువల్ల సకలమైనవారికి తెలియ చేయడమేమనగా, ఇటీవల కర్నూలు జిల్లా నందికొట్కూరుతాలూకా మాసాపేట గ్రామం పర్వతరెడ్డిగారి తిప్పారెడ్డి అనునతడు యిటీవల 9-9-44 తేదీన కొన్నిరోజులు కాయిలాగావుండి కడపటి మూడురోజుల నుండి తెలివిలేక స్మారకముతప్పి చనిపోయి వుంటున్నాడు. అతను బ్రతికివుండుకాలములో ఏలాటి పీలుఖామాగాని, విక్రయములుగాని, ఆయకాలుగాని వ్రాయించివుండలేదు అతనునిస్సంతుగా చనిపోయినందున అతని ఆస్తులు భార్యతదనంతరము పుత్తడవార్సులలో ముఖ్యుడు వీరారెడ్డి. పుత్తరవార్సహక్కులకు భంగము కలిగించవలయునని దుష్టతలంపుతో నాగిరెడ్డి కలమందలపాడు తిమ్మారెడ్డి సుమాస్తా మియ్యాపాలు, తిప్పారెడ్డి, తెల్లు పాపన్న, బుచ్చిరెడ్డి, చిన్నపుల్లారెడ్డి, చిన్నబాలిరెడ్డి వగయిరాలు చేరి లేనిపోని సృష్టన పీలువగయిరాలు సృష్టించవలె నని ప్రయత్నపడుచున్నారని తెలియవున్నది. అట్లు వార లేమైన సృష్టన పీలువగయిరాలు బనాయింపుచేసినయెడల వాటినిబట్టి తిప్పారెడ్డి ఆస్తులలో యెవరికిన్ని యేలాటిహక్కు బాధ్యతలు కలుగనేరవు. సదరు తిప్పారెడ్డి లోకులకు యేలాటి అవ్యవహారములు సహోలేదు. గాన వారలు యేయువిధ అక్రమమయిన ప్రామిసరీలు గాని, పీలుఖామాలు గాని సృష్టన చేసినయెడల పుత్తరవారసులను వారలహక్కులను బాధించనేరదని యిందు మూలకముగా యావన్మందికి తెలియచేయడమయినది.

మాసాపేట, 29-9-44. } L. T. పర్వతరెడ్డిగారి వీరారెడ్డి.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు):



దానంతట అదేతడవకు ఆపు మాట్లు పేల్చును. మీదటొంగలదు. ఆయువుండు వీటి పట్లదెలిపించి మిమ్ములను కాపాడుకొనవచ్చును. వైద్యపు అవసరంలేదు. మె 2 పెట్టెలగుండ్లతో రు 6 ఇ. మేలురకము రు 8/- స్పెషల్ రు. 12/- పోస్టేజి రు. 1/4/-. 1 దాచ్చి రిస్తువాని రుచికము. ఆర్డరు యింగ్లీషులోవాయుడు.

CALCUTTA WATCH CO. (Sec 396)
Post Box No. 12203, Calcutta.

ప్రకటన

మంచిపేటలో మా ఆంధ్రదిన, పచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్మటకు శ్రీ కె. శేషం రాజుగారిని శ్రీ టి. సీతారాంగారి స్థానే మా మ్యూస్ వెండరుగా ది 19-10-1944 తేదీనుండి నియమించినాము.

మేనేజరు.

గంటల పంచాంగం

శ్రీరాగ సం॥ కార్తిక శు॥ ద్వితీయ 1944 సం॥ అక్టోబరు 19 గురువారం

సూర్యోదయ 5 41 సూర్యాస్త 3.13 వర్జ్యం రా 7 31 మొ 9-14 వ.

శు॥ తృతీయ అక్టోబరు 20 శుక్రవారం

సూర్యోదయ 2-35 అస్త 4 27 వర్జ్యం ఉ 7.26 మొ 9 7 వ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ కార్తిక శు॥ ద్వితీయ గురువారము

అంతా అసంబద్ధమే

గాంధిజీ విడుదల జరిగి ఐదు మాసములు కావచ్చింది. తగు మాత్రం స్వస్థత కలిగిన వెంటనే గాంధిజీ దేశపరిస్థితులను సాకల్యంగా సమాలోచన చేసి, 1941-వ సంవత్సరపు పరిస్థితులకు 1942-వ సంవత్సరపు స్థితిగతులతో పోలిక ఏ మాత్రం లేదనీ, కాంగ్రెసు సమష్టి శాసనోల్లంఘనాన్ని ప్రారంభించబోదనీ స్పష్టంగా ప్రకటించాడు. గాంధిజీ విడుదల వల్ల దేశంలో శాంతికి చింతాకంత భంగం వాటిల్లలేదు సరిగదా, అంతకు క్రితం రెండు సంవత్సరాలుగ ప్రభుత్వంవారి దృష్టి కందక రహస్యంగా చరించుతూ వచ్చిన కాంగ్రెసువాదులు పెక్కుమంది గాంధిజీ మాటను శిరసా వహించి ప్రభుత్వంవారి వశమైనారు. కాంగ్రెసు శాసనోల్లంఘనాన్ని ప్రారంభించదని గాంధిజీ స్పష్టంగా ప్రకటించిన పిమ్మట కూడా ఆగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వంవారు పట్టుబట్టడం జాతీయ సంస్థయైన కాంగ్రెసు మహాసభకూ, తద్వారా భారతజాతికీ తలవంపులు ఘటింపచేయాలన్న తలంపు తప్ప వేరొకటి కాదు. ఆగస్టుతీర్మానాన్ని కాంగ్రెసు అమలు జరుపలేదన్న మాట అటుండనిచ్చి, ఆ తీర్మానాన్ని ఆమోదించింది అఖిలభారత కాంగ్రెసుసంఘం కాబట్టి, తీర్మానాన్ని ఉపసంహరించుకొనేటందుకు తిరిగి అ. భా. కాంగ్రెసు సంఘం సమావేశం కావలెను గదా. పోనీ, కొనకు వర్కింగు కమిటిసభ్యులందరైనా సమావేశం కావలసిన అవసరంలేదా? వర్కింగు కమిటి సభ్యులను విడుదల చేయకపోవటంలోనూ, గాంధిజీని వారితో సంప్రదించనీకుండా చేయడంలోనూ, కడకు గాంధిగారిని చూడటానికి సైతం రాజప్రతినిధి నిరాకరించడంలోనూ ప్రభుత్వంవారి వుద్దేశ్య మేమని? నాయకులను విడుదల చేసే విషయంలో ప్రభుత్వంవారి చర్య ఎంత దురవగ్రాహ్యమో, అంత అసంబద్ధంగా కూడా వుంటున్నది.

ఇక, జైలునుంచి తిరిగివచ్చినట్టి గాని, జైలుకు వెళ్ళకుండా బయటవున్నట్టి గాని కాంగ్రెసువాదుల విషయంలో నైనా ప్రభుత్వంవారు నవ్యమైన, సహేతుకమైన విధానాన్ని అవలంబిస్తున్నారా అంటే అదీ లేదు. ఈ సందర్భంలో బర్మా రాష్ట్రప్రభుత్వం అనుసరించే పద్ధతికీ వేరొక రాష్ట్రప్రభుత్వం అనుసరించే దానికీ ఎక్కడా సామ్యంలేదు. సంయుక్త రాష్ట్రంలో కాంగ్రెసువాదులు సమావేశమై ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితిని విమర్శించి తమ అభిప్రాయాలు ప్రకటించేటందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. బొంబాయి కాంగ్రెసు శాసనసభ్యులు సమావేశమై గాంధి - జిన్నా సంప్రదింపులను గురించి చర్చించి, గాంధిగారిలో విశ్వాసం ప్రకటించటానికి బొంబాయిప్రభుత్వం అడ్డుపెట్టలేదు. బొంబాయిలో కొన్ని చోట్ల జాతీయపతాకోత్సవాలు సైతం నిరాటంకంగా కొనసాగుతున్నవి. బొంబాయినగరంలోనే చట్టవిరుద్ధమైన సంఘాలుగ నిషేధించబడని జిల్లా కాంగ్రెసు సంఘాలు కొన్ని తిరిగి పని చేస్తూ వున్నవి. చెన్నరాష్ట్రంలో మాత్రం కాంగ్రెసుసంఘాలపై నిషేధం సడలించబడలేదు. కాంగ్రెసు శాసనసభ్యులు సమావేశమయ్యేటందుకు కూడా రాష్ట్రప్రభుత్వం సమ్మతించలేదు ఈ రాష్ట్రంలో కాంగ్రెసునాయకుల విడుదల విషయంలో కూడా ప్రభుత్వంవారొక నిర్ణీతమైన విధానం అవలంబిస్తున్నట్టు కనిపించదు. నాలుగైదు మాసాలుగ అస్వస్థులుగావున్న ఆచార్య రంగాగారిని విడుదల చేసేందుకు ప్రభుత్వంవారికి ఇంతకాలం పట్టింది. వీరితోబాటు, తీవ్రంగా వ్యాధిగ్రస్థులైన ఆంధ్రనాయకులు మరికొందరింకా జైళ్లలో మగ్గుతూనే వున్నారు. ప్రభుత్వవిధానం ఇంత అసంబద్ధంగానూ, ఇంత నిర్దాక్షిణ్యంగానూ ఎందుకుండవలెనో వూహ కెంతమాత్రం అందదు.

దేశంలో ఆర్థిక పరిస్థితి సాష్టవంగాలేదు. చాలినంత ఆహారం లభించక, ప్రజలు ఆకలితోనూ అనారోగ్యంతోనూ నానాబాధల పాలౌతూ వున్నారు. నోరు లేచి తమ బాధలు చెప్పకొనేటందుకు వినగల నాధులులేరు.

జపానుపై యుద్ధం ఇకముందెన్నడో ప్రారంభం కావలసి వున్నది. జపానుపై దండయాత్రకు భారతదేశమే మిత్రరాజ్యాలకు ప్రధాన కేంద్రం. ఇట్టి పరిస్థితిలో భారతదేశంలో జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పి, సంతృప్త భారత ప్రజాసహకారాన్ని పొందటమే మిత్రబలాలకు అత్యవసరం కాదా? ఇందుకైనా బ్రిటిషు ప్రభుత్వం వెంటనే కాంగ్రెసు నాయకులందరినీ చెఱవిడిపించి, కాంగ్రెసు మొదలైన జాతీయ వర్గాలతో సమాధానానికి రాబటం అవసరం.

ట్రాము ఎలక్ట్రిసిటీ వరపరచుకోవాలి

కార్పొరేషను తీర్మానం

మదరాసు, అక్టోబరు 18: మదరాసు ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషను, ట్రాము కేసుకంపెనీ కార్పొరేషను వశంచేసికొని ధనాదాయాభివృద్ధి సత్వరి పాలనకు తోడ్పడవలెననియు మదరాసు ప్రభుత్వంద్వారా ఇండియా ప్రభుత్వాన్ని కోరుచు కార్పొరేషను ప్రత్యేక సభలో నిన్న తీర్మానించబడెను.

గోధుమల రేషనింగు

మదరాసు రేషనింగు ఆఫీసరుగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఈ నెల 22 వ తేదీనుండి గోధుమలు రేషనింగు చేయబడును. గోధుమలే ఆహారంగా అలవాటుగలవారికి పుష్కలగా గోధుమలు రేషను యివ్వబడును. కనుక అట్టివారు తమ రేషనుకార్డులను తమ డిస్ట్రిక్టు అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులవద్దకు తీసుకుపోయి మార్చించుకొని, తమ తమ జిల్లరగుకొనదారులవద్ద రిజిస్టరు చేయించుకోవాలి.

ఆకెన్ వద్ద మిత్రవిజయం

మాస్ ప్రాంతంనుంచి శత్రునిష్క్రమణ

లండను, అక్టోబరు 17: ఆకెన్‌కు ఉత్తరంగావున్న రిపబ్లిక్, కోల్‌ఫీల్డ్ అనే రెండు పట్టణాలను మిత్రసేనలు పట్టుకున్నట్లు రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

ఆకెన్ వాయవ్యంగా పలాయనమార్గాన్ని మూసివేసిన మిత్ర కాల్బలదళాలు బార్డెన్ బర్గ్‌నుంచి పైపైతిదిశ పురోగమించినవి.

జర్మనుల ఎదురుదాడి

ఆకెన్ నగరానికి పడమటవున్న జర్మన్ సేనలు మిత్రచక్రబంధాన్ని భేదించాలని విజృంభించి ఎదురుదాడి జరిపారని 'సుప్రీమో' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు అర్ధరాత్రివరకు సాగిన ఈ ఎదురుదాడిని అమెరికనులు జయప్రదంగా అరికట్టగలిగారు.

జర్మన్ ప్రకటన

ఆకెన్ చుట్టూ జరుగుతున్న విలంబక యుద్ధంలో కొత్త ఉధృతం ఏర్పడిదనీ, అదనపు కాల్బల, టాంకు దళాలను ప్రయోగించి సరఫరా మార్గాన్ని మరీ తగ్గించివేశారేగాని, మార్గాన్ని పూర్తిగా భేదించలేదనీ జర్మన్ ప్రకటన తెలుపుతున్నది మెట్జ్‌కు వైరుతిదిశగా వున్న డ్రియాంట్ గుర్గ్ తిరిగి తమకు వశపడినట్లు కూడా జర్మన్ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

వెన్రేయిజ్ వీధులలో....

బ్రిటిషు కాల్బలదళాలు వెన్రేయిజ్ పట్టణ వీధులలో చేరినవనీ, మాస్ నది పశ్చిమభాగాన్నుంచి జర్మనులు ఖాళీచేస్తున్న సూచనలు కనిపిస్తున్నవనీ బ్రిటిషు ద్వితీయ సైన్యంతోవున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ రంగంలో మొత్తంమీద మిత్రసేనలు పురోగమనాన్ని సాధించినవనే చెప్పవచ్చు.

వెన్రేయిజ్ వీధులలో ఇటిటిపద్ద తీవ్రయుద్ధం జరుగుతున్నది. జర్మనులకు ఇక్కడా అనేక రక్షణస్థానాలువున్నవి. ప్రస్తుతం పట్టణంలో సగభాగం మిత్రవశమైంది మిగతా భాగమునుంచికూడా జర్మనులను క్రమేపీ తరిమివేస్తున్నారు వెన్రేయిజ్ పూర్తిగా మిత్రవశం కావడానికి ఇక ఎంతో వ్యవధిపట్టదు

ఓవర్లూను వద్దవున్న బ్రిటిషు కవదదళాలు 5000 గజాలు ముందుకుపోయి మ్యాక్స్-వెన్రేయిజ్ రస్తాను నరికివేసినవి బ్రిటిషు కుడిపార్శ్వంలో జనరల్ డెవర్స్ అధ్వర్యకింద అమెరికను ప్రధాన సైన్యకవచదళాలు పోరాడుతున్నవి. వెన్రేయిజ్ మ్యూస్‌నదికి పశ్చిమంగా వున్న జర్మను రక్షణస్థానాన్ని.

లిమొపోల్డు కాల్వకు ఉత్తరంగా మిత్రసేనలు మెలమెల్లగా పురోగమనం సాగిస్తున్నాయనీ, ఇప్పటివరకు 1000 గజాలు ముందుకు పోయినవనీ ఐసెన్‌హోవర్ కార్యాలయప్రకటన. ఆకెన్‌కు తూర్పుగా జర్మనులు చాలా ఎదురుదాడులు జరిపారుగాని లాభంలేక పోయింది.

కొలోన్‌పైదాడి

18,00 కు పైగా మిత్ర విమానాలు కొలోన్‌పై 17 వ తేదీన దాడి చేసినవి ఈ పట్టణం ఆకెన్‌కు 40 మైళ్లలో మాత్రమే వున్నది. వాచ్చెరన్ దీవులో కాపిటోల్ పశ్చిమముగా వున్న ఆనకట్టపై మిత్రవిమానాలు దాడి జరిపినవి. ద్వీపాన్ని జలమయంచేయడానికే ఈదాడి జరిగింది.

6,06,666 ఖైదీలు

పశ్చిమ ఫ్రాన్సుపై దండయాత్ర ప్రారంభమైనది మొదలు ఇప్పటి వరకు 6,06,666 మంది జర్మనులు ఖైదీలుగా చిక్కారు.

రోవ్‌టెరిక్, పట్టణం ఆకెన్‌కు 2000 గజాలు ఉత్తరంగానూ కోల్‌ఫీల్డ్ దానికి కొంచెం ఉత్తరంగానూ వున్నవి.

అనంతపూరు మునిసిపాలిటీ రద్దు

స్పెషలు ఆఫీసరు నియామకం

అనంతపురము, అక్టోబరు 17: అనంతపురము మునిసిపాలిటీని ప్రభుత్వమువారు ఒక ఏడాదికాలము రద్దుచేసి స్పెషల్ ఆఫీసరును నియమించినట్లు ఉత్తరువువచ్చినది. ప్రస్తుత కమిషనరుగానున్న శ్రీ ఆర్. లక్ష్మీపతిగారే స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడిరి. 1942 నుండి ప్రభుత్వమువారి పరిపాలనలు, హెచ్చరికలను గమనించక మునిసిపాలిటీవారు స్వవశహరించిరనియు, అందువల్ల ఆర్థికస్థితి చక్కబడలేదనియు, ప్రభుత్వమువారి నోటీసుకు మునిసిపాలిటీవారి సమాధానము తృప్తికరముగా లేదనియు తలచి మునిసిపాలిటీని రద్దుచేసినట్లు ఉత్తరువులో తెలుపబడినది.

శ్రీమతి సరోజనీదేవి

నిషేధపు టుత్తర్వును ప్రభుత్వం రద్దుచేసింది

బొంబాయి, అక్టోబరు 16: పత్రికావారితో వుత్తరప్రత్యుత్తరాలు నడపటం, ప్రకటనలు చెయ్యటం కూడదని ఇదివరకు గానిచిన నిషేధపు టుత్తర్వు ఇక అవసరం లేదని తలచినందున భారత ప్రభుత్వంవారు సదరు ఉత్తర్వును రద్దుచేశారు.

జనవరి 28 వ తేదీన ఆమెపై ఈ ఉత్తర్వు జారీచేశారు. బహిరంగ సభలలో పాల్గొనరాదనీ, వూరేరింపులలోకి వెళ్లరాదనీ, పత్రికల వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించరాదని ఆ వుత్తర్వు చెబుతోంది. న్యూఢిల్లీలో జనవరి 25 వ తేదీని కాంగ్రెసుకు అల్లరులకూ సంబంధంలేదనీ, కాంగ్రెసువారు జపాను కనుకూలు రన్నమాట అబద్ధమనీ ఆమె ఖండితంగా చెప్పింది. అనంతరం ఆమె లాహోర్‌లో వుండగా ఈ వుత్తర్వు జారీచేశారు.

మిత్రరాజ్యాల ప్రధాన కార్యాలయం

వాషింగ్టన్, అక్టోబరు 17. యూద్వెట్టు అధ్యక్షుడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుచూ, మిత్రరాజ్యాల ప్రధాన కార్యస్థానాన్ని ఒక్కచోటనే కట్టివుంచక సమావేశాలు ప్రపంచమన్నిప్రాంతాల జరుపుతూండాలని చెప్పారు.

యు. పి. సి. సి.

లండన్, అక్టోబర్ 17: జర్మనీతో యుద్ధం అయ్యాక ఏర్పడ్డం, ఇంకా కొంత కాలమూడాయు. పి. సి. సి. పనిచేస్తుందని కోశాగారమంత్రి సర్ జాన్ అండర్సన్ గారు ఇవాళ కామన్సులో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గాంధీజీ - సయ్యద్ మహ్మదు సంభాషణలు

మూడవనాటి సమావేశ విశేషాలు

వర్ధాగంజ్, అక్టోబరు 17: మహాత్మాగాంధీ, డా॥ సయ్యదు మహమ్మదుగార్లు బజాజ్‌వాడి బంగళాలో నేటి మధ్యాహ్నం మూడవసారి సమావేశమయి, ప్రస్తుత రాజకీయపరిస్థితినిగురించిన తమ సంభాషణలను యథారీతిగా సాగించారు. దేశంలో నేడు పొడసూపుతున్న రాజకీయస్థితి గతులనుగురించి కారాగారంలోని కార్యవర్గసభ్యుల ఉద్దేశ్యాలను డా॥ మహమ్మద్ గారు మహాత్ముడికి సాకల్యంగా ప్రకటించినట్లు తెలిసింది.

సయ్యదు మహమ్మదుగారు ఇక్కడ ఇంకా ఒకవారం రోజులపాటు ఉంటారు.

జయప్రకాశ నారాయన్

లాహోరు, అక్టోబరు 12: 1942 సం॥ చివర హజారీబాగ్ జైలునుండి తప్పించుకొనిన కాంగ్రెసు సోషలిస్టు నాయకుడు జయప్రకాశ నారాయన్ విచారణ దీపారు రాష్ట్రంవెలుపల ఒకకోర్టులో జరుగునని నమ్మకమైనవారిద్వారా తెలియుచున్నది రాజద్రోహము, కుట్ర, దౌర్జన్యవిప్లవము మూలమున ప్రభుత్వమును కూలద్రోయుట, దోపిడి మొదలైన నేరములకు ఈతనిని విచారించెదరని తెలియుచున్నది. దానికి సంబంధించిన వ్యవహార కాగితములు సేకరింపబడుచున్నవనీ, అనేకమంది సాక్షులు విచారింపబడుదురని తెలియుచున్నది. అని కలకత్తా అమృతబజారు పత్రికలో వారి లాహోరు ప్రత్యేకవిలేఖరి వార్త.

మేలురకం బట్టల ఉత్పత్తి

టెక్స్‌టైల్ బోర్డు ఏర్పాటు

బొంబాయి, అక్టోబరు 10: టెక్స్‌టైల్ బోర్డువారి పరిశ్రమల సంఘంవారి సిఫారసుపై మేలురకంబట్ట ఉత్పత్తి పెంచటానికి ఆయాప్రాంతాల్లో వుత్తమమార్గాన పంచటానికీ భారత ప్రభుత్వంవారు చర్య తీసుకుంటున్నారు. డిసెంబరు 1 వ తేదీనాటికి మేలురకంబట్ట బాగా ఉత్పత్తి అయి తీరాలట.

ఇప్పటి ఉత్పత్తి ఏమాత్రం తగ్గించరాదు. అందుపరిగిన రాతుసిబొగ్గు ఇప్పటికి తగ్గకుండానూ బరసెల పోయాక కొంచెం హెచ్చుగానూ గూడా ఇస్తారట.

నూలును సవర్ధంగా పంచిపెట్టడానికి ఒక స్కీముమును తయారుచేస్తున్నారు. మద్రాసు ప్రావిన్షియల్ టెక్స్‌టైల్ కమిటీవారు చెన్నపట్నానికి తయారుచేసిన ప్రత్యేక స్కీము అమలు జరుపుటకు టెక్స్‌టైల్ బోర్డువారు అంగీకరించారు.

(స్వ. వి)

కార్మికపక్షం అధికారానికి వచ్చినా

ఇండియాకు స్వాతంత్ర్యం లభింపదు

బర్మింగ్‌హాం, అక్టోబరు 15: క్రింద పేరు తిలక్, సరర్కారుల అనుయాయులైన భారతజాతీయవాదులు ఇక్కడ చాలా జయప్రదంగా సమావేశాలు జరిపారు. అదేవిధంగా ఈ ఏడాది భారతజాతీయ మహాజనసభ అభిమానులు, అనుయాయులూ ఇక్కడ ఏర్పాటుచేసిన సమావేశం బాగాజరిగింది. గ్రేటుబ్రిటనులోని కాంగ్రెసువాదులు అనే పేరుతో బ్రిటనులోని వివిధప్రాంతాలనుంచీ పట్టణాలనుంచీ కార్మికులూ, వ్యాపారస్థులూ సభకు వచ్చారు. అంతర్జాతీయ రంగంలో ఈ మధ్యనవచ్చిన మార్పులు భారత రాజకీయ హోదాను ముందుకు తెచ్చినవని వీరి నమ్మకం "కాంగ్రెసు ఇండియాకు ఏకైక ప్రతిధిసంస్థ. గాంధీజీ ఏకైక నాయకుడు." అని ఘంటారవంగా వారంతా చాటారు హిందువులూ, ముస్లిములూ, సిఖ్కులూ అంతాకూడా భారతఖండాన్ని ఏకదంగానూ ఖండించటానికి వీలు లేదని మహాత్ముడు బొంబాయిలో నిలిచిన ప్రకారమే నిలవవలెననీ రామగారి ఆయనకు బాసటయై నిలుస్తామనీ చెప్పారు. మిత్రరాజ్యాలు భారత స్వాతంత్ర్యాన్ని గుర్తించాలని వీరు ఒకపద్ధతిగా ఆందోళన జరపదలచుకున్నారు.

అధ్యక్షుని ప్రసంగం

సభకు 800 పైబడి భారతీయులు వచ్చారు. అధ్యక్షుని విషయమై కొంత రగడ జరిగాక పి బి సీతారామయ్య అధ్యక్షత వహిస్తూ ఇట్లా చెప్పారు:-"వచ్చే ఎన్నికల్లో కార్మికపక్షంవారు మెజారిటీగా వస్తారనీ మీ స్వాతంత్ర్యప్రమాణాన్ని పాలిస్తారనీ ఎన్నడూ భ్రమపెట్టుకోకండి. ఒకవేళ నామమాత్రావశిష్టమైన కార్మికప్రభుత్వం ఏమన్నా వచ్చినా, కన్సర్వేటివ్‌ల సహాయంలేందే వాళ్లు ఒక్క అడుగు ముందుకు వెయ్యరు ఇంకో పదిసంవత్సరాల పాటైనా ఈటోరీల పాలన అవ్యాహతంగా సాగుతూనే వుంటుంది. ఈ టోరీలను మీపైపుకు తిప్పటానికి మీరు గట్టిగా ప్రయత్నించాలి. ఫలించినా ఫలించకపోయినా పురుషయత్నం మానరాదు.

జపానును ఓడించాలంటే భారతదేశ సహాయాన్ని పూర్తిగా స్వీకరించాలి. అట్లా చేసినట్లయితే పసిఫిక్‌లో యుద్ధం త్వరగా ముగుస్తుంది. ఈ ఆంగ్లో-అమెరికన్ సైనికుల రక్తప్రవాహాలు ఇంత ఘోరంగా ఏరులై పారవు. అమెరికా అధ్యక్షుని ఎన్నికలో ఉభయ అభ్యర్థులనూ, చర్చిల్-గాంధీ సమావేశానికి తోడ్పడుతారా అని ఓటర్లచేత గట్టిగా అడిగించాలి. జపాను యుద్ధానికి, భారత సహాయస్వీకరణకు ఇది చాలా అవసరం.

తీర్మానాలు

గాంధీనాయకత్వాన్ని నెగడుమోనూ జిన్నాను పాకిస్తాన్‌ను బ్రిటిషు వైఖరినీ తెగనాడుతూనూ తీర్మానాలు చేశారు.

పాకిస్తాన్ విషయమై ఒక ముస్లిం ప్రతిపాదించగా, సిఖ్కు బలపరచగా ఈ క్రిందితీర్మానం ఆమోదించబడింది. "గ్లాస్గో, ఎడింబరో, మాంచెస్టర్, లివర్పూలు, న్యూకాజిల్, బ్రాడ్‌ఫర్డు, లండన్ హాలు, ప్రుయిస్టరీ, కవెంట్రీ, లండన్ ప్రాంతములనుంచి ఈ సమావేశమునకు వచ్చిన అధిక సంఖ్యాకులైన ముస్లింలు పాకిస్తాన్ ఏర్పడుటలో గాని రాకూడదని తమ ప్రాతికూల్యాన్ని, అభిమతమైన పట్టుదలను వెల్లడిచేస్తున్నారు. అది కాకుండా కాయశక్తులూ పోరాడగలం. జిన్నాకు, పాకిస్తాన్‌కూ ఎన్నడూ దాసి నియ్యము".

ఇటలీలో మిత్రపురోగమనం

ఇటలీ, అక్టోబరు 17: అష్టమసేన ఏడ్రియాటికు కోస్తాలో రిమినీ, బోలోనా రోడుయందు ముఖ్యస్థలమగు సెనేనాపట్టణమును చుట్టుముట్టుచున్నవి. న్యూజీలాండు స్థిటను సేనలు యీపట్టణానికి రెండు మైళ్లలోనున్నవి.

బోలోనాకు 9, లేక 9½ మైళ్ల మారంలోయుండే పంచమసేన సైనికులు ఆవగరం మీదను పోలీమేరలమీదను కొన్నాళ్లుగా ఫిరంగులు ప్రేలుస్తున్నారు. నిన్న జర్మనులు మిత్రస్థావరాలపై ఫిరంగులు ప్రేల్చుటకు ప్రారంభించారు: కెసెలింగు సేనాని శేషముగా శతఘ్నులు యికర యుద్ధసామగ్రి జతపరచి పలు తిరుగువాడులు సాగించెను.

కొండలమీదుగా కొద్దికొద్దిగా పురోగమిస్తున్న పంచమసేన రిమినీ రస్తాకు 17 మైళ్లలో చేరినది. ఏడ్రియాటికులో జర్మన్ ప్రతిఘటన బలీయమగుచున్నది.

(ఈ దెను

మాస్కో, అక్టోబరు 18: ఈడెనుగారు నిన్నను పోలిష ప్రధానితో సంప్రదించిరి. మాటాపుగారు నిన్న ఈడెనుగారికి సందేశమిచ్చిరి.

పోలీసుల అధికారాలు: హైకోర్టువారి జోక్యం

ప్రివీకౌన్సిలు తీర్పు

లండన్, అక్టోబరు 17: మాజీ-అఫీషియల్ రిసీవరు భ్యాలా జీర్ అమ్మాన్ గారిపై పోలీసుల మంచిపోర్టులలో క్రిమినల్ నేరములు తెలుపబడినవి. దానిపై ప్రతివాది హైకోర్టువారి దరఖాస్తు చెయ్యగా క్రి ప్రో. కోడ్ 561 (ఎ) క్రింద అట్టి విచారణ చెయ్యరాదని పోలీసు చర్యను రద్దు చేయుమా వుత్తర్వు చేసిరి. దానిపై క్రౌన్ అపీలు వచ్చింది. హైకోర్టు వుత్తర్వును రద్దుచేస్తూ లార్డు పోర్టుగారు యిట్లా చెప్పారు. నేరము మోపబడిన ముద్దాయి నిర్దోషియని కోర్టుకు రావటానికి, వచ్చి ఋజువుచేసుకోవటానికి యెల్లప్పటి ఆటంకం లేదో అదేవిధంగా పోలీసుల ఎంక్వయిరీలలో గూడా కోర్టువారు జోక్యం చేసుకోరాదు న్యాయాధికారుల అనుమతి లేకనే అట్టి యెంక్వయిరీ సదుపు హక్కు ఇండియాలో పోలీసువారికి వున్నది. న్యాయాధికారుల పోలీసుల విధులు ఒకదాని కొకటి అనుబంధముగ నుండవలెను గాని విరోధముగా రాదు. ఎవరివి ధులు వారు నెరవేర్చుకోవచ్చును. పెనియస్ కార్పస్ దరఖాస్తు వచ్చిన దానిపై హైకోర్టువారు ఉత్తర్వులు వేసుకొనవచ్చు కోర్టు వారి యెదుట వాజ్ఞి వచ్చినవేగాని జోక్యం చేసుకోరాదు.

వైకౌంట్ సైమన్, లార్డు చాన్సలర్, లార్డు షోర్టల్, సర్ మాక్సవెల్ నాయర్ గారలు సదరు అప్పీలును విచారించి తీర్పు నిచ్చిరి.

ఎం. ఎన్. ఆణేగారు

కొలంబో, అక్టోబరు 17: సింహళంలో భారతప్రభుత్వ ప్రతినిధిగా వుంటూన్న ఎం. ఎన్. ఆణేగారు మద్రాసుకు ఇవాళ పయనమయ్యారు. అక్కడనుండి ఢిల్లీ వెడతారు. ఇండియాలో మూడువారాలు వుంటారు.

శరత్ బోస్ అరెస్టు

కలకత్తా, అక్టోబరు 18: శరచ్చంద్రబోస్ కుమారుడు ప్రస్తుతము మూడవ రెస్యులేషనుక్రింద ఖైదీగా వుంటూన్న శరత్ బోస్ గారి ఇంటిని నిన్న శోధించినమీదట ఆయనను స్పెషల్ బ్రాంచి పోలీసులు అరెస్టుచేసిరి.

ఇంగ్లాండుపై దండయాత్ర: జర్మని ఆలోచన

బ్రెస్లౌ, అక్టోబరు 17: జర్మనులు ఇంగ్లాండుపై దండయాత్ర సాగించాలనే ఆలోచనతో తయారుచేసికొన్నట్లు లాలది ఇంగ్లాండు, బెల్జ్, ఐర్లాండు దేశపటాలు బ్రెస్లౌలో ఒక బండ్లశాలలో బ్రిటిషు వారికి కొనకను ఆపట్టాలు 1940-41 లో ముద్రింపబడెను. వాటిలో కొన్ని పటాలు 1943 లో ముద్రితమైనందున అప్పటికి కూడా జర్మనులకు ఇంగ్లాండు దండయాత్ర ఆలోచన యుండెనని అర్థమగుచున్నది.

రాయిటర్

కమ్యూనిస్టులు-కాంగ్రెసు

మదరాసు, అక్టోబరు 18: శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ సంయుక్త రా



బలము . . .

అతి మోటుపనులకు ఆనాటట్లుగా కోహినూర్ అన్నివకాల పట్టుదారాలు, ట్వయినులు చేయబడినవి. అవి చాల గట్టివి. అందుచే మంచి నాణ్యమైనవి. మీరు కొనేటప్పుడు కోహినూర్ కుట్టుదారాలు, గాలిపటంట్వయిన్లు అని అడిగండి.

Kohinoor
SEWING THREADS & TWINES

Enquiries to:-
NAHALCHAND LALOOCHAND
Baria Building, Pydhonie, BOMBAY.
Sadar Bazar, Delhi; Bazar Bikanarian, Amritsar; Buranpuri Bhagol, Surat.
Distributors for Mysore State:
Himatlal Laxmichand & Co., Kumbhar Peth, Bangalore.

NIP28

ఎల్లప్పుడు
ఆర్. సి. మిస్కీ యింగువ
వాడుడు. అది యింటివలలో శ్రేష్ఠమైనది.
జీర్ణశోకమును చక్కచరచి రక్తమును వృద్ధిచేయును

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములు

ఇనుపకడ్డీలు అమర్చిన చక్రములతో గరగరమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగిపోయేవారు.

కాని యిప్పుడో

స్వస్తికా బ్రాండ్ బండ్ల టైర్లు

టోంగా టైరు

మీకు అట్టి భయము తొలగించి మీ బండి సుఖప్రదము అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినవి.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్స్:
బసంత్ గోకేల్ అండ్ కో
గాంధినగర్, బెంగుళూరు సిటీ

దాచిపెట్టుట, అధికలాభములను పొందుటను నివారించుట

'H. P. P.' ఉద్యమమునందొక సంవత్సరము

ఈ ఉద్యమ ఫలితముగ మార్కెటులో కొనగోలుదారునకు పూర్వముకన్న ఇప్పుడు నిశ్చయముగ ఎక్కువ న్యాయము జరుగుచున్నది. కాని ప్రతిదోటను అతనికి కలుగవలసినంత ప్రయోజనము కలుగుటలేదు. అధికలాభములు తీయుట మొదలైన అన్యాయములు దెబ్బతిన్నవికాని చావలేదు. కీటి సంహారోద్యమం ముఖ్యంగా బిజాపూరికే ఏర్పడినది. ఇందులో చేరండి. 'దా. అ. ని.' శోధక దళమున మీరును చేరినట్లు పరిగణించుటకు మద్రాసులో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లకుగాని, స్పెషల్ అసిస్టంటు కమర్షియల్ టాక్సు ఆఫీసర్లకుగాని వ్రాయుడు.

మీరు మీరు సహాయపడినకొలదిని మేము మీకు సహాయపడగలము.

నాగరిక నగరములలో ప్రఖ్యాతి పొందినది పారిస్ నగరమే!

నవీన ఉత్పత్తి! పాటిలేని కాంతి!



అరిదమములు అందమును వృద్ధులలో ధగధగలాడునట్లు చేయునది

పారిస్ వజ్రమే

మీదు దళము వర్ణించినాను. నేను మీ పరిశ్రమలాగుటకై వ్రాయుడు. ఆదరువేయుడు.

T.S తంగజేలుపిళ్లై & G.K.సుందరరాజన్
బిగ్ బజారువీధి : : లిరుచినాపల్లి.

ప. గో. జిల్లా కళాశాల

భీమవరంలో స్థాపింప నిర్ణయము

(మా విలేఖరుల వద్దనుండి)

భీమవరం, అక్టోబరు 15: యీ జిల్లాలో కళాశాల స్థాపించుటకు స్థల నిర్ధారణ నిమిత్తం ప॥ గో॥ జిల్లా వాస్తవ్య సభ భీమవరంలో 14 వ తేదీని జరుపబడునని శ్రీ గంధి వెంకటరెడ్డినాయుడుగారు, శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావుగారు, శ్రీ రాజు పాపయ్యగారు వెంకట్రావుగార్లు చేసిన- నోటీసుప్రకారం పలుప్రజేకముల నుండి చాలమంది ప్రముఖులు విచ్చేసినారు. శ్రీ ఆర్. వి. రామారావునాయుడు గారి ఆధిపత్యమున పాత తాలూకాబోర్డు భవనమందు పెద్దసభ జరిగెను. స్థలము నిర్ధారణ విషయమై విశ్వవిద్యాలయము వారికి వదలివేసి యేవిధమైన కాలేజీ స్థాపన వలసినది నిర్ణయించుటకు శ్రీ గాపుపాటి గారున్ను, అగ్రహారులవారున్ను తమ ఉపన్యాసాలలో సూచించిరి.

ఈ విషయమై వారి అభిప్రాయం తెలుపుచు పలువు రుపన్యసించిరి.

తక్కిన తాలూకాలవారు యేలాచేసి నప్పటికి, భీమవరంలో కళాశాల స్థాపించుటకు సుమారు 4, 5 ప॥ల నుండి కృషి జరుగుచున్నందువల్ల నన్ను, యీ తాలూకాలో సుమారు ఆరులక్షలవరకు విరాళములు ప్రోగుచేసి 50 యకరముల స్థలము సంపాదించుటకు యీ తాలూకా కమిటీ వారు పూనుకున్నారని శ్రీ నందూరి శేషారావుగారు చెప్పిరి.

ఈ క్రింది తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించబడినది. "యూనివర్సిటీ కాలేజీ భీమవరములో స్థాపించుటకు భీమవరం తాలూకా ప్రజలు ఆరులక్షల రూపాయలున్ను, 50 యకరముల స్థలమున్ను సిద్ధపరచేయుటకు పూనుకున్నందుకు, అక్కడిన తాలూకా వారు తమ సహకారముయిచ్చి నచో కాలేజీని భీమవరంలో స్థాపించుటకు తోడ్పడుటకున్ను, విశ్వవిద్యాలయమువారికి వదరు కళాశాల భీమవరములో స్థాపించుటకు యీ జిల్లా వాసుల సభలో కోరదగినది."

అనంతరం వదరు కాలేజీ స్థాపించుటలో కృషిచేయుటకు తాలూకాకమిటికి ముగ్గురుసభ్యులతో ఒక కమిటీ యేర్పాటుకోబడినది. ఈ కమిటీ సమావేశపరచి అధ్యక్షుల యెన్నిక జరిపి మేర్పాటు చేయుటకు శ్రీ దంతులూరి నారాయణరాజుగారిని కన్వీనరుగా యెన్నుకున్నారు. అభినందనముతో సభ ముగిసినది.

ఆంధ్రరాష్ట్ర ధాన్యవుత్పత్తిదార్ల సభ - నివరణ

నిడుబ్రోలు, అక్టోబరు 15: ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ నన్నపనేని వెంకటసుబ్బయ్యగారిట్లు వ్రాయుచున్నారు:

ఈనెల 14 వ తేదిని ఆంధ్రపత్రికలో ఒక ప్రత్యేక విలేఖరి రిపోర్టులో రంగాగారిని పూరేగింపుతో యింటికి తీసుకు వెళ్లినట్లుగా వ్రాయబడింది కాని యిది వాస్తవంగాదు. రంగాగారికి వేలకొలది ప్రజలు స్వేచ్ఛనుపద్ద ఆఖండ స్వాగతం యిచ్చినమాటమాత్రం వాస్తవం. కాని పూరేగింపు జరుగలేదు. గుంటూరుజిల్లాలో పూరేగింపు నిషేధింపబడి వుండుటయే యిందుకు కారణం. ఇక జరుగిన విషయంలో సుత్తెకొడవలి వేసిన జండాలు అనిమాత్రం వ్రాసినందువల్ల కొన్ని అపోహలకు అవకాశం యిస్తూవుంది. ఆ సందర్భంలో జాతీయ జెండాపై సుత్తె కొడవలి వేసిన జెండాలు వుపయోగింపబడ్డాయి.

రాజకీయపైది విమర్శన

నిడుబ్రోలు, అక్టోబరు 15: శ్రీయుత పుల్లి వెంకటరామయ్యగారు (కంగవరం, పల్నాడు తాలూకా కాంగ్రెసు ప్రతినిధులు) పులీపురం జైలునుంచి 1 సంవత్సరం 9 మాసములశిక్ష పూర్తి అయినందున విడుదలపొంది మన్ను యిచ్చుటకు వచ్చిరి.

భీమవరం, అక్టోబరు 9: భీమవరం పంచాయితీ బోర్డు సభ్యస్థానములలో కాళీగాయున్న నాల్గవవార్డు శ్రీ సుకర బ్రహ్మయ్యగారు పోటీలేకుండా ఎన్నుకోబడినారు.

పాముకాటుకు చికిత్స

గుడివాడనుండి యలమంచిలి సుబ్బారావుగారిట్లు వ్రాయుచున్నారు:

ప్రపంచములో పాముకాటుకల్ల ప్రజలు చికిత్సాధానము తెలియక అనేకమంది చనిపోవుచున్నారు. యీ క్రింద తెలియపర్చిన విధముగా చికిత్సచేసిన యెడల ఒక క్షణములో స్పృహవచ్చును.

అటుకమామిడిచేరు గంధము తీసి రెండు కండ్లలోనూ వేయుటయు. వేసినవెంటనే ఒక సెకండుకాలములో తగ్గును.

అటుకమామిడిచెట్టు ఎక్కువగా కనెలు ప్రక్కనయున్నూ మరుగోడల మీదనున్నూ మొలచి వుంటుంది. కనుక మీ పొలాలలోగాని దొరకును. యిది ఎర్రటి కాండంగా వుండి గ 4½ అడుగు పొడవుపెరుగు ఒక్కొక్కటి చూచ్చగా ప్రతి కమ్మపుగద్ద నాల్గు ఆకులు వుండును. ఆకు అనుకోకుండా చిన్నగా తెంపితే ఆకులోనుండి వుండు చిన్న తెల్లటి నూలువలె నూనె వస్తుంది. దీన్ని తెచ్చి ఎండబెట్టుకొని దాచుకొనవచ్చును.

కడప మామిడికేసులో తీర్పు

ముగ్గురికి మరణశిక్ష

(మా విలేఖరుల వద్దనుండి)

కడప, అక్టోబరు 14: కడప సెషన్సు జడ్జిగారైన శ్రీ ఎ. పిల్లాగారు గౌరు వెంకటన్ మరి ఇద్దరు ముస్లింలను 302, ఇ. పి. సి. క్రింద నేరస్థులుగా ఎంచి మరణశిక్ష విధించిరి. మరి ఆరుగురు మహమ్మదీయులను కొమ్మినేనిరెడ్డి క్రింద నిందితులుగా తీర్మానించి జయిలు శిక్షలు విధించిరి. అబ్దుల్ రహిమాన్ అను నతనికి పందేహాముల్లా కలుపఫలితముగ ఒకసారి విడుదల గావించిరి.

ఈ సదరుంది మహమ్మదీయుడు ముద్దాయిలు కడపపట్టణ వాస్తవ్యులు, గత ఏప్రిలు 25 వ తేది రాత్రి నారాయణసింగుకును ఈ కేసులో ముద్దాయి అయిన పీరాక్ సాహెబ్‌కు కలహము జరుగగా, వెంకటప్ప అను నతడు జోక్యము కలిగించుకొని ఇద్దరు తగవులాడవలదని చెప్పిరి. అందుకు ఫలితముగా ముద్దాయిలు గోకలితోను, కర్రలతోను వెంకటప్పను కొట్టగా అతడు మృతినొందెనని ప్రాసిక్యూషన్ వారు 10 మంది మహమ్మదీయులపై ఛార్జి పెట్టిరి.

పబ్లికు ప్రాసిక్యూటరైన శ్రీ టి ఎం. శేషాద్రిగారు ప్రాసిక్యూషన్ జరిపిరి. శ్రీయుతులు కె. యం. దొరస్వామి అయ్యంగారు, బి. విశ్వనాథయ్యగారు ముద్దాయిల పక్షము వాదించిరి.

రాయలసీమప్రచారక సంఘం

గుంతకల్లు, అక్టోబరు 16: ఆంధ్రమహాసభ తరఫున రాయలసీమలో ప్రచారము సలుపుటకు బయలుదేరిన ప్రచారకసంఘ సభ్యులు శ్రీయుతులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, జి. వి. పున్నయ్యశాస్త్రి, నరసింహదేవర సర్వనారాయణ, చెరుకువాడ నరసింహంగార్లు యీ సాయంత్రం సంధ్యాలసుండి హుల్లిమైలలో గుంతకల్లుకు వచ్చిరి. ఈ సాయంత్రము గుంతకల్లులో బహిరంగసభ జరిపి రేపువుదయం బళ్లారికి ప్రయాణమయ్యెదరు:

చిత్తూరుమండల కార్యక్రమము నిలుపుదల

గుంతకల్లు, అక్టోబరు 16: ఆంధ్రమహాసభ ప్రధానకార్యదర్శి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

రాయలసీమలో సంచారము చేయుచున్న ఆంధ్రమహాసభ ప్రత్యేక ప్రచారకసంఘమువారి కార్యక్రమములో చిత్తూరుజిల్లాకు సంబంధించినంతవరకు ప్రస్తుతము నిలుపుదలచేయవలసినది. ప్రచారకసంఘసభ్యులు అక్టోబరు 28 వ తారీఖునకు వారివారి స్వస్థలములు చేరి ఆంధ్రమహాసభవారి తీర్మానము ప్రకారం దీపావళోత్సవములు జరుపుటకు వెళ్లవలసివచ్చినందున యీ కార్యక్రమము ప్రొద్దుటూరుతో నిలుపుదల చేయవలసినది.

త్వరలో చిత్తూరుజిల్లా కార్యక్రమము మరల ప్రకటింపబడును.

పాలకొండలో బియ్యము కరవు

పాలకొండ, అక్టోబరు 14: పాలకొండలో బియ్యము దొరకుటలేదు. బ్లాక్ మార్కెట్టు పూర్తిగా లేకపోవుటచే ఎట్టివారలకు చాల కష్టముగా నున్నది. కోఆపరేటివ్ స్టోర్సు ఒక్కటే సప్లయి చేయుచున్నందువల్ల చాల యిక్కట్టుగా యున్నది స్టోర్సువారు అధికారుల ఉత్తరువులు ననుసరించి ధాన్యాన్ని కితరగతులుగా విభజించి బియ్యము, చోళ్లు, చిట్టెడలు యిచ్చుచున్నారు. అందువలన చాలమంది అసౌకర్యమనుభవింపుచున్నారు. కొందరికి కోటాప్రకారం లభించుచుండుట లేదు. యీ అలజడి ఆందోళనకరమై, ఒక్కొక్కప్పుడు 2, 3 దినములనుండి వంటలు లేక కష్టపడిన కుటుంబములు ఎన్నియో గలవు.

మదనపల్లిసీపాలిటి

కడప, అక్టోబరు 15: కడప మునిసిపల్ కౌన్సిలు కు శ్రీ ప్రత్యేకస్థానమునకు శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు సభ్యురాలుగా ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడినది.

మున్నా రావుసాహెబ్ పి. శేషయ్య బ్రోషి (టైర్ మిన్) గారి అధ్యక్షత క్రింద కూడిన మునిసిపల్ సమావేశములో మదనపల్లి యాను ఈ పట్టణములో సరోధించుటకై వలయు వస్తువులను కొనుటకు రు 1,000/- మంజూరు చేయబడెను.

కడదవోలు, అక్టోబరు 10: కడదవోలు స్థానిక యువజనసంఘ సాధారణ సమావేశము

శ్రీ అగర్‌వాలా రామకిషన్‌లాల్ గారి అధ్యక్షతను జరిగెను. నూతన సంవత్సరమునకు ఈ క్రిందివారు ఎన్నుకొనబడిరి: సభ్యులు మహమ్మద్ (అధ్యక్షులు), తీర్థాలవంకటరత్నం (కార్యదర్శి), ఎ. ఎస్. ప్రకాశరావు (సహాయ కార్యదర్శి), సరిపల్లి వెంకటరాజు, కె. వి. గనాయకులు, బంకే సత్యనారాయణ, ఎలపర్తి నారాయణమూర్తి, గ్రంథి పూర్ణచంద్రరావు, అమ్మాన్ ఖాన్ నాగు సభ్యులు.

పట్టణ వార్తలు

కార్మికసభ

మదురాయి, అక్టోబరు 18: ఢిల్లీలో యీ నెల 28, 29 తేదీలందు జరుగు మూడు పార్టీల కార్మికసభకు, భారతీయ కార్మిక ఫెడరేషను ప్రతినిధులకు సంపాదకులు శ్రీ కృష్ణమూర్తి యం. యల్. ఎ. గారు, యం. యస్. యం. పైజ్యే ఉపాధ్యక్షులు ప్రభుత్వము నియమించబడిరి.

కార్మికసభయందు నిర్బంధపు భీమా నియమాలు కార్మికులకు ఎతిగకు వర్తిస్తాయి; వివిధ పత్రికలందు కనీ వేతనము నిర్ణయించుట, యుద్ధం ముగిసిన తరువాత పనులు కుగుర్చుట; కార్మిక తగవుల చట్టం, బబ్బుధీమాకు ప్రభుత్వపోయా, మున్నగు విషయాలు చర్చింపబడును.

ఆంధ్రసెనేటు ఆధ్యక్షమికుసభల ఎన్నికలు

ఆంధ్ర సెనేటుకి ఆధ్యక్షమికు కౌన్సిలు నుండి ఎన్నికకు యీ దిగువ 4 గురు అభ్యర్థులుగ నిలిచిరి:—

బి. గోవిందరావు (గుంటూరు) వి. సాంబమూర్తి సోమయాజి (విశాఖ) సి. వెంకటరావు (గుంటూరు) డా॥ కె. బి. విలియంసు (గుంటూరు.)

ఆంధ్ర సెనేటునుండి అకడమికు కౌన్సిలునకు యీ దిగువ ఆగ్గురు అభ్యర్థులుగ నిలిచిరి:—

డా॥ ఎం. వి. కృష్ణరావు (విశాఖ) కస్తూరి నారాయణమూర్తి (మదరాసు) ఎ. లక్ష్మీనారాయణరావు (యలమంచిలి) ఎం. వి. రామమూర్తి (గుంటూరు) వి. రామయ్య (మచిలీపట్నం) ఎం. వంకటరంగయ్య (మదరాసు.)

ఆయేషా అబ్దుల్‌కాదిరుగారి భార్యను ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేటు సభ్యురాలుగ గవర్నరు నియమించిరి.

ఉద్యోగుల మార్పు

డబ్ల్యు. స్కాట్‌బ్రౌను ఐ. సి. ఎస్. సెలవుమీద రిటైరయ్యాబోర్డు 1 వ సభ్యులుగను, సివిలుసప్లయిసు కమిషనరుగను సి. మాస్టరు మరుగారిస్థానే పనిచేయుదురు. వారు 2 వ సభ్యులుగను, ఇ. సి. పురుగారు 8 వ సభ్యులుగను, ఎ. ఎఫ్. డబ్ల్యు డిక్సను, 4 వ ఎ ఆర్. సి. వెస్టులేకుగారు 5 వ సభ్యులుగను పనిచేయుదురు.

పి. చంద్రశేఖర మీనన్‌గారు జిల్లా మునసబుగ నియమింపబడిరి.

డి. సి. టి. కామిరాజుగారు జిల్లా పోలీసు సూపర్నెంటు ఇండియా ప్రభుత్వానికి మార్చబడిరి.

కొత్తఅధ్వైజరు

సర్. ఎస్. ఎం. స్ట్రాతీగారు 17 తేదీ సర్. హ్యూహుడుగారిచేత ప్రథమ అధ్వయిజరుపదవి స్వీకరించుకొనిరి.

హిందూ ధర్మశాస్త్ర సవరణ

హిందూ ధర్మశాస్త్ర సవరణ చిత్తుచట్టం, ముఖ్యమయిన దేశభాషలలోనికి తర్జుమా చేయించి పనులు త్వరలో చిత్రయానికి రాగలవని ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 18:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినపప్పు డిలీ ఆఫీసువెల 56-0-0. 57-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి చెక్కురకం స్టాకుచేయ ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 139 0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-0-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: తెంపారకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 170-0-0

దక్కెర: కాస్సుకు 47-1-6 47-9-6 బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరరకం) 45-2-0 పెద్దబంగారు తులం 67-8-0. సీమవెండి తులము 100 కి (కిలో) 124-8-0 తులం వెండి 1 కి 1-4-6.

సేల్స్‌టాక్సు. ప్రత్యేకం

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదరంగు (5పౌ) 26-7-0. కాయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంటోడియా (10 పౌ) 13-1-3. 40. నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కాతారి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం కాప్సిన్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు రూ. 35-1-0.

న్యూయార్కు వస్త్రమార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 17:

న్యూయార్కు వర్తక: అక్టోబరు Dropped డిసెంబరు 21.83 / 21.84 జనవరి 21.76 / 21.76 మార్చి 21.81 / 21.81 మే 21.78 / 21.78 జూలై 21.51 / 21.51 మిడ్లింగ్ హోజరు 22.33 (*Mutilated)

డిసెంబరు (గరిష్టరకం) 21.87
(కనిష్టరకం) 21.83

లీసెంబరు బాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21 84
నిన్న ..	21 83
నేటి ముగింపు వెల	21.83
నిన్న ..	21 85

బట్టలుతుకుట సులభపర్చడమైనది

స్వస్తిక్ 777 గుడ్డలసబ్బుతో బట్టలు తెల్లగా వుతుకుట సులభం, శీఘ్రము. పొదుపుకడ్డీలుగాను, క్యూబులుగాను, ట్విన్సుగాను ప్రతిదోట దొరకును.

స్వస్తిక్ 777 వాషింగు సోపు

సేల్సుడిపో: 158, బి. బ్రాడ్వే, జి. టి. మదరాసు.

డబ్బుకొనగలిగిన శ్రేష్ఠమైన సిగరెట్లు



లవ్యమైన వర్జీనియా పొగాకుయొక్క పుత్తమరకముండి తయారుచేయబడినది. విల్సు నేవికట్ సిగరెట్లు కేవలము వర్జీనియాపొగాకుతోనే చేయబడినవి. చట్టముప్రకారం అనుమతింపబడిన గరిష్ఠప్రమాణములో, అమెరికన్ పొగాకుగూడ కలుపబడినది.



WILLS'S
Navy Cut
CIGARETTES

10 సిగరెట్లు 4 అ.

స్థానికమైనట్టిగాని రాష్ట్రీయమైనట్టిగాని వన్నుగల చోట్ల అధికము.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.
NC/16

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగాకర్షించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమందలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు చేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

పాపులర్ టాయ్‌లెట్ పౌడరు

మీ ముఖానికి మృగుత్వం, తేజస్సును చేకూర్చి సౌందర్యాభివృద్ధికి తోడ్పడుతుంది.

పాపులర్ టాయిలెట్ వర్క్సు,
40, రామకృష్ణన్ వీధి,
జి. టి., మద్రాసు.

శతమానంభవతి!

మహాత్మునకు శుభవాద, జయవాద, ఆశీర్వాద సందేశాల పరంపర

[ఒక ప్రముఖ విలేఖరి]

"ఈ సందేశానాలోనుంచి భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను—రాజేంద్ర."

బీహారులో ఎక్కడో ఒక క్రిటిషుజైలులో పడియున్న బాబూ రాజేంద్ర ప్రసాదుగారు నాలుగేనాలుగు మాటలతో సంక్షిప్తంగా, మధురంగా, మనఃపూర్తిగా పంపించిన యీ సందేశము అందినది. ఈ సందేశమును, నేను నేటికి బయటకు తీయకుండ రాళ్లగట్టలవి రత్నం సంపాదించినట్లుయింది. గాంధిమహాత్ముని జన్మదినమున ఆయనకు వచ్చిన శతవాద జయవాద ఆశీర్వాద సందేశములు కుప్పలు తెప్పలుగా మేటివలె పడియున్నవి. ఆ సందేశము గట్టలోనుంచి రాజేంద్రప్రసాదుగారి తంతివార్తను త్రవ్వి బయటకు తీశాను.

యిటువంటి దివ్యసందేశములు ఇంకా యెన్నియున్నవో వెతికి చూడవలెననే కుతూహలం నాకు కలిగింది. అందుమీదట, "శోధింపంబడె సర్వశాస్త్రములు" అన్నట్లుగా ఆ దస్త్రములన్నీ సమగ్రంగా సాకల్యంగా సమగ్రంగా శోధించి తరిశోధించినాను. ఎక్కడైనా ఒకటి రెండు కాగితాల కట్టలు ఏమూలనైనా పడిఉంటే నా దృష్టికి రాకుండా తప్పిపోయిరేమో నేను గ్యారంటీగా చెప్పలేను. ఈ సందేశాలు శరపరంపరగా కొన్ని రోజులవరకూ వస్తునే ఉన్నాయి. రెండు ప్రవాహాలు పరస్పరం పోటీచేస్తున్నట్లుగా రెండురకాల తంతివార్తలు విశ్రాంతిలేకుండా వచ్చిపడుతూనే ఉన్నాయి. ఒక ప్రవాహము మహాత్ముని జన్మదినాభినందన సందేశపరంపర. రెండో ప్రవాహం, నిరంతర ప్రవర్ధమాన కస్తూరిబాయి స్మారకనిధివిరాళ సందేశపరంపర.

వాటన్నియు ధారాళముగా వర్షించిన వైరసు మహాకవి, ఆ మహాసమరముకై అర్జెన్ మహారణ్యమునందు సమావేశమైన బ్రిటిషు సేనను చూచి అవమానపరిచి అల్లరియు ఆవేశంతో అల్లలాడెనని గ్రాశాడు అదేసంగా, మహాత్ముని జన్మదిన సందేశములన్నిటిని కస్తూరిబా నిధి వసూళ్ల సందేశములను నిధి విరాళములేకుండా వార్ధాకు సేవాగ్రామమునకు విద్యార్థులగానితెచ్చిన అవిద్యుత్తు త్రుటకూడా భావోద్వేగంతో కపిలియు ఉనని శాభావం

మరువరాని సత్వరుసులు

శాంతరైన నిర్బంధులుండా, శారీరకమైన స్వేచ్ఛాగ్రాహి కొంత జెలులు నాడి కడుపు మైనప్పిన మేము అభిప్రాయము ఆడుపల మా భావములు వెలడించుటకు కొంతవరకు స్వతంత్రులమైయున్నాము కాని, యీ మనోస్పందనలో ఏనతో కలిసి పాల్గొనవలెననే ఆశతో, అడిగినతో, ఉన్విగ్నులుగుతూ వున్న వ్యక్తులకు, గొప్పవార్లయితేనేమి, కొద్దివార్లయితేనేమి, విఫలమనోరథులైన ఆ సత్వరు పులనందరినీ మనము మరువకూడదు. అహమ్మదునగరములో నిర్బంధితులైయున్న కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులు మహాత్మున కొక అభినందన సందేశమును సూచిగా పంపుటకు బొంబాయిగవర్నమెంటువారు అనుమతి నొసంగిరని బొంబాయిలో ఉడగా నేను కొన్ని కింపదంతులను లీలగా కర్ణాకర్ణిగా విన్నాను. అయితే, వారికంటె పైఅధికారులు అటుతర్వాత బొంబాయి ప్రభుత్వమునకు అడ్డుకువచ్చి అట్టి అనుమతిని యివ్వకుండా చేశారా ఏమిటి? కాని, ఆ కాంగ్రెసు కార్యకర్తసభ్యులు అట్టి అనుమతి తమకు కావాలని కోరియుంటారు. కోరియు డరని ఊహించడానికికూడా వీలులేదు. వారిలో ప్రతివారును తండ్రిబిడ్డ, గురువుకు శిష్యుడు, మక్కప్రవక్తకు మతానుసరుడు స్మరించినట్లుగా మహాత్ముని స్మరిస్తూ ఉంటారు. ఆ వర్కింగుకమిటీ సభ్యులలో ఒకరైన డా॥ సుహమ్మదుగారు విడుదలయై వచ్చారుగనక, ఆయన తన సహచరులందరి తరఫున వారి అభినందన సందేశములను అందజేయడం పని డా॥ మహమ్మదుగారికి ఒప్పజెప్పబడింది. ఈ ప్రభుత్వము ఇదివరకే ఎండి మొండిబారినది. ఈ యుద్ధం వచ్చిన తర్వాతను, నిర్బంధం సాగించబడుటవల్లను మరింత నిర్దాక్షిణ్యమై రాతిసుండెగలదై గడ్డకట్టి ఘనీభవించి ది.

దీర్ఘాయుష్మునకై ప్రార్థనలు

"బాపూజీ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా భగవంతునకు 75 లక్షల ప్రార్థనలు" అని నిర్బంధవాసంలో ఉన్న ఒక డిటెన్యూ రాసిన సందేశం తంతివార్త వచ్చింది. కస్తూరిబాయి నిధికి వసూలైన ముత్తగల బ్యాంకు పుస్తకమును తాను స్వయంగా యిచ్చిన బహుమానంలాగున ఆయన కిచ్చింది. ఆ బ్యాంకు పుస్తకం మూలంగానే భారతదేశపు గ్రామనాపాలన్నింటికీ మంగళకరమైన మహోపకారములు ప్రసాదింపబడనున్నవి. మన అదృష్టవశాత్తు ఆమె ఆనాడు అక్కడకు రాకుండా గైరహాజరై యుండినట్లయితే, ఆమె చాలా అమోఘమైన భావోద్దీప్తమైన జన్మదిన సందేశమును గాంధీజీకి పంపియుండేది. మన భారతజాతీయ చేతిహాసమునకొక యమూల్యాభరణంగా ఉండేది. ఆ సాహిత్యాలంకారక్రాంత గద్యస్తవకాన్కగా సమర్పింపబడేది. కస్తూరిబాయి మరణించినప్పుడు ఆమె గాంధీజీకి వ్రాసినలేఖ అలేఖ్యమైన భావమాధుర్యం, సాహసధైర్యకందని దేవదాసు గాంధీగారు అన్నమాట అసత్యంకాదు. ఆమాట నేనుకూడా అంగీకరిస్తాను. సరోజినీదేవిగారు భారతజాతీయోత్తేజపూతమైన సాహిత్యరచనలో అనుపంచిన కొత్తపోకడ కొంతవరకు ఆమె సంతతిలో వారికే ఒకకి పట్టుపడి భద్రంగా కృతార్థ పొందుతోంది. ఈమె సేవాగ్రామానికి పంపిన సందేశంలో కన్నతల్లి ప్రేమమూర్తీభవించి యున్నది.

ఈసుపెనుప్రశంస

"ప్రొఫెసరు యీన్‌స్టైనుగారు సమర్పించిన ప్రశంసాపత్రమున్నూ భారతజాతియొక్క జోహారులన్నూ, మిమ్ములను మరువలేని మానవలోక ప్రవక్త చక్రవర్తిగా మీకు అఖండ కీర్తి ప్రతిష్ఠ చేశాయి. కాని, కోట్లకొలది జనసామాన్య హృదయాంతర్గతానురాగ భావము మీయందు అత్యంతప్రేమతో లోకబాంధవులని శ్లేషప్రకాశంగా వెల్లడిస్తోంది. ఇట్లు, లీలామణినాయుడు—ఈ సందేశం తరువాత "కమలోద్భవ" యని పేర్కొనిన మరొక యువతి సంతప్రేమాతిశయముతో, అక్షీణమైన కృతజ్ఞతపత్రచ్ఛాయతో తవసందేశాన్ని పంపింది. ప్రపంచంలో ఉన్న మనోహరమైన పేర్లన్నిటి చాలాకాలకు సరోజినీనాయుడుగారి పిల్లలకే అంకితమైనాయి. పెట్టిన కమలోద్భవ యనే అర్థంగల పేరు వహించిన ఆ యువతి నామధేయం "పద్మజ"



మొత్తమును గాంధీజీ వక్తిప్రమాణము పట్టి ఆయనకు యెన్నో సంవత్సరాలు నిండినవో కస్తూరిబాయి స్మారకనిధి అన్నిలక్షలతో నిండవలెనని నిర్ణయించారు కాని యీ డిటెన్యూయొక్క తెక్కప్రమాణాన్ని బట్టి గాంధీజీకి ఎన్ని పవత్సరాల వయస్సున్నదో అన్ని పదలక్షల ప్రార్థనలు ఆయన ఆయుర్వారోగ్యాభివృద్ధి నిమిత్తమై భగవంతునకు దాలుచేసికోవలసినవి. అయితే ఆ ప్రార్థనకు ఈ జే వ్యత్యాసము లేకపోయినట్లు తెలుసు. ఈ పామరలోకం ఊహించజాలని అనేక మహాకార్యాలు భగవత్ప్రార్థనా ప్రభావంవల్ల జరుగుతాయి మరొక డిటెన్యూ బాపూజీకి నూరేళ్లు నిండాలని కోరుచున్నాడు. మరొకరు ఇంకా ఉన్నతశిఖరాలకు వెళ్లి బాపూజీని ప్రస్తుతించి కీర్తించాడు

"నేటినమై పుట్టియుంటి వీవు మాగగన నీవు నొక్కకాంతులీను తారవై—లోకమంత నీదు జ్ఞానదీప్తి తేజరిల్లగా—"(దూపాలరాగం)

మంచిగేయ—పరిశీలనను పంజాబీభాషల మిశ్రమం.

తంతుజరిపిన సరోజినీనాయుడు

నామనస్సులో ఉన్నమాట దాచకుండా చెప్తున్నాను. ఈ జన్మదిన మహోత్సవానికి శ్రీమతి సరోజినీనాయుడుగారు హాజరుకావడం నాకు బాగాలేదు. ఆవిడ ఆనాడు కేరళం ప్రభుత్వ పద్ధతిగా ప్రవర్తించింది ఆశీర్వచన తంతుయాత్రా ఆమెద్వారా జరిగింది. ఆ సమయంలో చాలా పెద్దముత్తయిదువులా పనిచేయడం బాగా కూడా నటించింది తన ముందు గాంధీజీ 75 ఏండ్ల వాడుగా కాకుండా 17 ఏండ్ల కుర్రవాడుగా ఉన్నాడన్నటు ఆమె అప్పుడు ప్రవర్తించింది. కస్తూరిబాయినిధికి వసూలైన ముత్తగల బ్యాంకు పుస్తకమును తాను స్వయంగా యిచ్చిన బహుమానంలాగున ఆయన కిచ్చింది. ఆ బ్యాంకు పుస్తకం మూలంగానే భారతదేశపు గ్రామనాపాలన్నింటికీ మంగళకరమైన మహోపకారములు ప్రసాదింపబడనున్నవి. మన అదృష్టవశాత్తు ఆమె ఆనాడు అక్కడకు రాకుండా గైరహాజరై యుండినట్లయితే, ఆమె చాలా అమోఘమైన భావోద్దీప్తమైన జన్మదిన సందేశమును గాంధీజీకి పంపియుండేది మన భారతజాతీయ చేతిహాసమునకొక యమూల్యాభరణంగా ఉండేది. ఆ సాహిత్యాలంకారక్రాంత గద్యస్తవకాన్కగా సమర్పింపబడేది. కస్తూరిబాయి మరణించినప్పుడు ఆమె గాంధీజీకి వ్రాసినలేఖ అలేఖ్యమైన భావమాధుర్యం, సాహసధైర్యకందని దేవదాసు గాంధీగారు అన్నమాట అసత్యంకాదు. ఆమాట నేనుకూడా అంగీకరిస్తాను. సరోజినీదేవిగారు భారతజాతీయోత్తేజపూతమైన సాహిత్యరచనలో అనుపంచిన కొత్తపోకడ కొంతవరకు ఆమె సంతతిలో వారికే ఒకకి పట్టుపడి భద్రంగా కృతార్థ పొందుతోంది. ఈమె సేవాగ్రామానికి పంపిన సందేశంలో కన్నతల్లి ప్రేమమూర్తీభవించి యున్నది. X

జి. ఏ. నటేశనుగారు పంపిన సందేశము మహాత్మునకు కలుగజేసినంత సంతోషం యీ ప్రపంచంలో ఇంకెక్కడి నుండి వచ్చిన సందేశం కూడా కలుగజేసి ఉండదని నా అభిప్రాయం. ఆదికాలంలో గాంధీజీ పేరుమనకందరికీ ఎరుకపరచి సర్వజ్ఞానా కర్షణీయంగా చేసి, భగవద్గీతను ప్రచారం చేసినట్లుగా ప్రచారంచేసిన ప్రముఖుడు జి. ఏ. నటేశను.

దక్షిణాఫ్రికాలో అనాటి భారతీయుల హక్కుల కోసం రణధీరుడై పోరాడుతూ ఉన్నప్పుడు అనాటి భారతీయ స్వాతంత్ర్య సమరమునకు యీ దేశంలోని పత్రికా ప్రచారమే అప్రతిమాన సహాయంగా ఉన్నప్పుడు దక్షిణాఫ్రికాలో పనిచేస్తున్న మోహనదాసు కరంచందు గాంధీ ఎవరో చాలామందికి తెలియనప్పుడు దక్షిణ భారతదేశంలో చిరకాలంనుండీ పేరు మోసిన యీ గ్రంథ ప్రచురణ వ్యాపారి గాంధీపేరును వ్యక్తిత్వానికి తీసికొని వచ్చాడు. "ఏమాయేదేశ స్వాతంత్ర్యము నకై మీరు మీజీవితము ధారపోయుచు కష్టములు భరించుచున్నారో ఆ దేశ స్వాతంత్ర్యము లభించేవరకు మీరు చిరంజీవులై వర్ధిల్లెదరుగాక!" ఇదే జి. ఏ. నటేశను గారి సందేశం.

ఆత్యంతమైన ప్రేమ వాత్సల్యం నాసీకనుంచి వచ్చిన ఒక సందేశంలో కన్పించింది. "నూరేండ్లు నిండిన మా నాన్నగారున్నూ ఎనభైనిండిన మా తల్లిగారున్నూ తమ ఆశీర్వాదములను మీకు నివేది పవలసినదిగా నన్ను కోరిరి" అని ఆ సందేశంలో ఉంది. వయస్సులో అధికులైనవారికి సహజమైన పెద్దరికం, ఆధిక్యత ఉంటుంది. ఒకస్థానంలో స్వయంగా నూలువడికే స్వయం సూత్రకారులు దీర్ఘసూత్ర నిర్మాణసూత్రములనే అవలంబిస్తారనుటలో సందేహంలేదు. ఎందుచేతనంటే, వారు మహాత్ముని పుట్టినరోజు కానుకగా తాము స్వయంగా వడికిన 75 లక్షల గజాల నిడివిగల నూలున్నూ 376 రూపాయలున్నూ సమర్పించుకున్నారు.

చమత్కార వాక్కులో చాలా ఎక్కువ చనువుగాని ప్రేమాతిశయంగాని పరిస్ఫుటమవుతూ ఉంటుంది. అటువంటి తపనలు కొన్ని ఆ సందేశ సచ్ఛబ్దులలో కన్పిస్తాయి. ఒక సుప్రసిద్ధ ఆంధ్రుడు పంపించిన సందేశం కన్పించింది. ఆయన చెక్కుచెదరని కాంగ్రెసు ప్రతికూలుడు. గాంధీప్రతికూలుడుకూడా. ఆయన తన కలంపోటుతోయుక్తిగా చమత్కరించాడు. "మన సమానజన్మదినాభినందనము లివి" జన్మదినము ఉభయులకు ఒక్కరోజునే సమానంగా సంఘటించినదేగాని, గొప్పతనంమాత్రం కాదు! హైద్రాబాదులోని ఒక మిత్రుడు పాశ్చాత్యపద్ధతిగా అచ్చువేసిన జన్మదినాభినందనముల కార్డును పంపించాడు. ఒక హిందీ కవీశ్వరుడున్న తండ్రితో సరిసమాన సుప్రసిద్ధుడైన అతని కుమారుడున్నూ తమ సందేశమును గాంధీజీ స్వభావములో హిందీపదములలో తంతివార్తగా పంపించారు. "హమారీ ప్రణామ్-జీకర్ రహో" అన్నారు. బొంబాయిలోని ప్రజోద్యమసంఘమువారు రోమను లిపిగల హిందూస్తానీలో ఆశీర్వాదమును అందజేశారు.

కాశీలో "గాంధీ గరీబ్ సంఘం" అనే ఒకసంస్థ ఉంది. వారి వేదరికమే వారి యైకమత్యానికి సాధనం. గాంధీ తత్వంలో అదొక ఆధ్యాత్మిక సూత్రానుబంధము"

(మిత భాగం రేపు ప్రకటింతుము)

మహదేవదేశాయి జీవితచరిత్ర

రచింప మహాత్ముని సంకల్పం

అహమ్మదాబాదు, అక్టోబరు 18: తమ ఆంతరంగిక కార్యదర్శియైన కీ॥ శ్రీ॥ మహదేవదేశాయిగారి జీవితచరిత్ర రచనను మహాత్ముడు మళ్లీ చేపట్టి కొనసాగింపనిశ్చయించుకొన్నాడని 'గుజరాత్ సమాచార్' పత్రిక చెప్పినపడింది. ఆగాఖాన్ రాచనగరులో ఉండగానే మహాత్ముడు ఈ గ్రంథరచనకు ఉపక్రమించాడనీ, ఒక యాభై పేజీలు వ్రాయడం కూడా జరిగిందనీ, కాని దుఃఖాతిరేకంలో పడిపోయి ఆపైన వ్రాయలేక అప్పటికి అంతతోనే చాలించినారనీ తెలుపబడినది. గాంధీగారు విడుదలయివచ్చిన తర్వాత కీ. శ్రీ దేశాయిగారి మిత్రులు కొందరు ఆయనవద్దకు వెళ్లి, తమదివంగత మిత్రుని జీవితచరిత్రను ఒకదానిని తాము ప్రకటింప నిశ్చయించామని తమ సంకల్పాన్ని ఆయనకు ఎరుకపరిచారు. ఈ జీవితచరిత్ర రచనకు కావలసిన వస్తుసామగ్రి అంతా సేకరించే భారం దేశాయిగారి మిత్రులు వహించారనీ, గాంధీగారు త్వరలోనే గ్రంథం పూర్తిచేసి యివ్వనున్నారనీ తెలుస్తున్నది.



చాకలి మరీ పాడుచేశాడు!

—బట్టల ధరలు ఇంత ప్రియంగా వున్నవి

బట్టల ధరలు మండిపోతున్న యీ రోజుల్లో చాకలివాడు బట్టలను బండకేసి బాది ఈ విధంగా చింపుకు రావటం మీరు భరించలేరు. బట్టలు చాలకాలము మన్నునట్లు చేసుకొనుటకు, తొందరగా చిరగకుండా వుండే పద్ధతిని తప్పక చూడాలి. ఇంటిపద్ధ సన్‌లైటు "సబ్బు-రక్షణ" పద్ధతిని వెంటనే మొదలు పెట్టుట మంచిది. ఒక్కధారపు పోగైనా చెడకుండా బట్టలను తేలికగా బాగా తెల్లగా చేయగలుగుటచే, ఈ సున్నితమైన మార్గం చాకలివాని మోటపద్ధతి కంటె చాల మంచిది. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు, బండకేసి బాదనక్కరలేకుండా, బట్టలనుండి మురికిని తొలగించి శుభ్రపరచి చాలకాలము మన్నునట్లు చేయును. సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధానాన్ని యీ రోజునుంచే మీ పని మనిషికి బోధించండి.

మీ పనివాడికి సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధము నేర్పండి



1. గుడ్డలను బాగా తడపండి. 2. తడవాత సబ్బు బట్టకు పట్టించండి. మరీ మురికిగా వున్నచోట సన్‌లైటు బాగా పట్టించవలెను. 3. సబ్బు బట్టలకు బాగా అంటనివ్వండి. రాతిచేసినగాని కఱ్ఱతోగాని బాదవద్దు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు మురికినంతటిని వస్త్రమునుండి వదిలిస్తుంది. 4. మురికి అంతయు పోయేటట్టు బట్టలను బాగా పుసమండి, బాగా మురికిగావున్న బట్టకు ఇంకొకసారి సబ్బు పట్టించుట అవసరము.

సన్‌లైటు సబ్బు బట్టలను కాపాడును

LEVER BROTHERS (INDIA) LIMITED

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందింపును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టవంటి మెత్తని కురులను పెంచును.

సిప్రా

వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన నురుగు, సుగంధము, ఇందులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును అతి కోమలముగా నుంచును.

సుకుమార్యమైన చర్మముగలవారు గూడ వాడనిచేయుదు

BENGAL CHEMICAL

CALCUTTA : : BOMBAY.

ఏజెంట్లు: ఎస్. దేశాయ్ గొండర్ & కో., 41, బందర్ వీధి, మద్రాసు.

బహిష్టుక్రమము

రెగ్యులేటర్ (గవర్నమెంటు రిజిస్టర్డు) ఎంతకాలము నిలిచిపోయిన బహిష్టునైనను పునరుద్భవింపజేసి 2-3 గంటలలో దానికి సంబంధించిన జబ్బుల నన్నిటిని పోగొట్టును. 100/- పర్సెంటు గుణమిచ్చును. అపాయమైనది. ఖరీదు రు. 10-9-0. తాబీజు ఇంగ్లీషులో వ్రాయవలెను.

GANGA PRASAD LABORATORY,
(Estd. 1872,) DACCA (Bengal)

ది తాతా ఆయిల్‌మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

4254

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చేసంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కాగ్జమీద మీయొక్క అడ్రసు, ఏదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసిపంపండి. అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో కలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీసుతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమిలేక ఆస్తిరలని సుఖము, ఎవరితో నైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగా నైనా ధన ప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లే వాటినీ వివరంగా అవగా మాత్రముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పారితోషికానికి వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల మీకు కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయవలసినదే మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City

త్వరపడండి

ఇండియా ప్రభుత్వపు

బహుమతి పత్రాలు

సంపూర్ణ భద్రత. పెద్ద కొక్కిపు బహుమానం గెలవడానికి సంపత్తికోసికి రెండుమార్లు అవకాశం. రూ. 100 పత్రాలు ఒక్కొక్క లక్షవిభాగాల వరకు మొదటి బహుమానం రూ. 50,000. రెండవ బహుమానం రూ. 20,000 చొప్పున రెండు బహుమతులు. మూడో బహుమానం రూ. 5000 చొప్పున రెండు బహుమతులు. ఒక్కొక్క మారు చీట్లు తీసి మొత్తం బహుమతుల ధనం 1 లక్ష రూపాయలు. రూ 10 పత్రాలకు, మొదటి బహుమానం రూ. 2500. రెండో బహుమానం రూ. 1250 చొప్పున రెండు బహుమతులు, మూడో బహుమానం రూ. 500 చొప్పున పదు బహుమతులు, నాల్గో బహుమానం 250 రూ. చొప్పున పది బహుమతులు. మొత్తం ఒక్కొక్క వరసను ఒక్కొక్కమారు చీట్లు తీసి టన్నుకు బహుమతుల ధనం వెరశి 10,000 రూ. గడిచిన పత్రాలు మళ్ళీ బహుమానాలను సంపాదింపవచ్చును. బహుమతి మొత్తాలపై కాపిడిపన్ను గాని, సూపర్ టాక్సుగాని, అడిషనల్ టాక్సు గాని, కాన్సెషన్ పన్ను గాని లేదు. కొనడం మేలు; బహుమతులను సేకరించడం మేలు. మీ పెట్టుబడి ధనం 1949 జనవరి 15.న వాపసు యివ్వబడును. పూర్తి మొత్తం మీరు వాపసు తీసుకోవచ్చును. పూర్తి వివరాలకు, ఇండియాలోని ఏ రిజర్వుబ్యాంకు ఆఫీసుకుగాని, ఇంపీరియల్ బ్యాంకు ఆఫీసుకుగాని, బ్రిటిష్ ఇండియాలోని గవర్నమెంటు ప్రెజరీకిగాని, ఇండియా ప్రభుత్వం వారి ప్రెజరీ వ్యాపారం చేసే ఏ ఇండియన్ సంస్థా వంలోని ప్రెజరీకిగాని, వ్రాయండి.



ఇండియా ప్రభుత్వం వారి అర్థిక శాఖవారి ప్రకటన. AAA 966 TG

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras